RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:89 TUESDAY,SEPTEMBER 8,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :89 మంగళవారం, సెప్టెంబర్ 8, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ బిగ్ ఫైట్



**కేటీఆర్ అరెస్టు, టీషర్ట్ విప్పేసిన హరీశ్ రావు**

- కేటీఆర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్-పోలీసుల మధ్య తోపులాట పలువురు నేతలు టీషర్టులు విప్పి నిరసన
- నేతలకు గాయాలైనట్లు బీఆర్ఎస్ ఆరోపణ
- కౌశిక్‌రెడ్డి సహా నేతలతో పోలీసుల వాగ్వాదం

**తెలంగాణ పత్రిక:** తెలంగాణ అసెంబ్లీ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీఆర్ ఎస్ నేతలు, పోలీసుల మధ్య వాగ్వా దం కాస్తా తోపులాటకు దారితీసింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు పార్టీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. హరీశ్‌రావు, సుధీర్‌రెడ్డి, వివేకానందరెడ్డి సహా పలువురు నేతలు టీషర్టులు విప్పేసి నిరసన తెలిపారు. ప్రభుత్వ మిగతా2లో

## తాతా మధు వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం

- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్
- ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలని మండలి ఛైర్మన్ ను కోరిన వైనం
- స్పీకర్‌ను గౌరవించడం సభా సంప్రదాయమని వ్యాఖ్య
- బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర ఆరోపణలు 2





కంటతడి పెట్టిన స్పీకర్ ప్రసాద్ కుమార్

## అసెంబ్లీలో ఊహించని పరిణామం

- అసెంబ్లీలో కంటతడి పెట్టిన స్పీకర్ ప్రసాద్
- తాతా మధు వ్యాఖ్యలపై సభలో తీవ్ర చర్చ
- తాతా మధును డిస్మిస్ చేయాలని సీఎం డిమాండ్
- వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి
- స్పీకర్ తల్లి ప్రస్తావనపై సీతక్క ఆవేదన

తెలంగాణ అసెంబ్లీలో సోమవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. సభా కార్యకలాపాలు కొనసాగుతున్న సమయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీవ్ర భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. 2

# తెలంగాణలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర



- బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా ఉందని ఆరోపణ
- కొడంగల్‌లో 81 వేల ఓట్లు అనామలీస్ జాబితాలో ఉన్నాయని వెల్లడి
- 2029లో మోదీ ఓటమికి పునాది అన్న సీఎం
- పేదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర జరుగుతోందని ఆరోపణ
- లౌకిక శక్తులు ఏకం కావాలని రేవంత్ పిలుపు

**తెలంగాణ పత్రిక:** తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. మిగతా2లో





2

## నేను స్పీకర్‌ను, ఛైర్మన్‌ను దూషించలేదు..

- నా మాటలను కాంగ్రెస్ వక్రీకరిస్తోంది
- అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు
- స్పీకర్ స్థానంపై తనకు అపారమైన గౌరవం ఉందని వ్యాఖ్య తన గొంతు నొక్కేందుకు
- యత్నించిన పోలీసు అధికారులపై మాత్రమే తాను ఆగ్రహం వ్యక్తం చేశానన్న మధు



## ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

**పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు**

**తెలంగాణ పత్రిక:** తెలంగాణ శాసనసభకు వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని రాష్ట్ర పోలీసులను హైకోర్టు సోమవారం ఆదేశించింది. శాసనసభ్యులు ఏవైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ వ్యవహారాన్ని స్పీకర్ చూసుకుంటారని, పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. అసెంబ్లీ సమీపం లో సోమవారం ఉదయం చోటుచేసుకున్న 2లో

## సర్పంచ్‌లకు మంత్రి సీతక్క గుడ్ న్యూస్



**త్వరలో కొత్త బిల్లు!**

- గ్రామ నిధులు నేరుగా సర్పంచ్‌లకే ఇచ్చేలా కొత్త బిల్లు ప్రవేశపెడుతున్నామన్న మంత్రి సీతక్క
- ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ విధానంలో మార్పులు
- ఒత్తిళ్లను తట్టుకుని దృఢంగా ఉండాలని సర్పంచ్‌లకు సూచన

**తెలంగాణ పత్రిక:** తెలంగాణలోని సర్పంచ్‌లకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తీపికబురు అందించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన నిధులు నేరుగా సర్పంచులకే అందే లా త్వరలోనే అసెంబ్లీలో నూతన బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు ఆమె మిగతా2లో





## తెలంగాణలో 'ఎస్ఐఆర్' గడువు మరోసారి పొడిగింపు

- అక్టోబర్ 7 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్స్ స్వీకరణ
- సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తిని అంగీకరించిన ఎన్నికల సంఘం
- నవంబర్ 9న తుది ఓటర్ల జాబితా విడుదల

**తెలంగాణ పత్రిక:** తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమం గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగిం చింది. జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 7వ తేదీ వరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు సవరించిన మిగతా2లో

## బీజేపీకి అన్నింట్లో రాజకీయాలే కావాలంటూ కోమటిరెడ్డి ధ్వజం



- 22-ఏపై చర్చకు బీజేసీప సభ్యుల పట్టు
- భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నినాదాలు
- బీఆర్ఎస్ తో బీజేపీ కుమ్మక్కయిందన్న కోమటిరెడ్డి

## ఉద్యోగాల పేరుతో మోసం

### ప్రముఖ యూట్యూబర్ నందన అరెస్ట్



- శంషాబాద్ విమానాశ్రయంలో యూట్యూబర్ నందన అరెస్ట్
- లండన్‌లో ఉద్యోగాల పేరిట డబ్బు వసూలు చేశారన్న ఆరోపణలు

ప్రముఖ యూట్యూబర్ నంద నను శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానా శ్రయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ బిగ్ ఫైట్.. కేటీఆర్ అరెస్టు, టీషర్ట్ విప్పేసిన హరీశ్ రావు

తెలంగాణ అసెంబ్లీ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం కాస్తా తోపులాటకు దారితీసింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు పార్టీ నేతలను పోలీసు లు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలిం చారు. హరీశ్‌రావు, సుధీర్‌రెడ్డి, వివేకానం దరెడ్డి సహా పలువురు నేతలు టీషర్టులు విప్పేసి నిరసన తెలిపారు. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు బ్లాక్ డ్రెస్‌లో అసెంబ్లీకి వచ్చారు. అయితే నల్ల దుస్తులతో లోపలికి అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను అసెంబ్లీలోకి అనుమతించాలని డిమాండ్ చేశారు. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన సమయంలో ఎమ్మెల్యేలు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి సహా పలువురు నేతలు పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నేతలకు గాయాలైనట్లు ఆ పార్టీ నాయకులు ఆరోపించారు. హరీశ్‌రావు, సుధీర్‌రెడ్డి, వివేకానందరెడ్డి సహా పలువురు నేతలు టీషర్టులు విప్పేసి నిరసన తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్పా? అని నిలదీశారు. ఎన్నికల హామీల అమలుపై ప్రశ్నించకుండా తమను అడ్డుకుంటున్నా రని ఆరోపించారు. టీషర్టులు ధరించడంపై పోలీసు లు అభ్యంతరం చెప్పడాన్ని కూడా బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిం చారు. రాహుల్ గాంధీ టీషర్ట్ ధరిస్తే తప్పు లేనప్పుడు తమకు ఎందుకు అభ్యంతరం చెబుతున్నారని నిలదీ శారు. పిల్లలకు ఉద్యోగాలు అడిగితే విద్యా ర్థులపై పోలీసులు దాడులు చేస్తున్నారని మాజీ మం త్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఇదేం పాలన? అంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. తాజా పరిణామాలతో అసెంబ్లీ ప్రాంగణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# తాతా మధు వ్యాఖ్యల పై సీఎం ఆగ్రహం

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తాతా మధును తక్షణమే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసనమండలి ఛైర్మన్‌ను కోరారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసన సభలో సోమవారం మాట్లాడిన రేవంత్ రెడ్డి.. సభాపతి స్థానానికి ఎంతో గౌరవం ఉందన్నారు. స్పీకర్‌ను గౌరవించ డం చట్టసభల కనీస సంప్రదాయమని చెప్పారు. సభాపతి పై అభ్యంతరకరమైన భాషను ఉపయోగిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఇది స్పీకర్‌కు జరిగిన అవమానం మాత్రమే కాదని, సభలోని ప్రజాప్రతినిధులం దరికీ జరిగిన అవమానమని అన్నారు. బీఆర్ఎస్ సభ్యులను కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు పిలిపించి ఉసిగొల్పి పంపడం వల్లే ఆ పార్టీ నేతలు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. సభ్యుల హక్కులను కాపాడుతున్న స్పీకర్‌ను ఉద్దేశపూర్వకంగా అవమానించారని విమర్శించా రు. ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో సంయమనం పాటిస్తు ందని, దాన్ని తమ చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో సభలను చూశా నని, చట్టసభల్లో ఇంత అభ్యంతరకరమైన భాషను ఎప్పుడూ చూడలేదని రేవంత్ అన్నారు. ఇలాంటి వైఖరిని క్షమిస్తూ పోతే ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు ఉన్న గౌరవం దెబ్బ తింటుందని హెచ్చరించారు. మరోవైపు బీజేపీపైనా సీఎం విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలను కాపాడేందు కు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో నిర్ణయం తీసుకున్న తర్వాతే బీజేపీ లేవనెత్తిన అంశాలపై చర్చిస్తామని రేవంత్ స్పష్టం చేశారు.

# తెలంగాణలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. రవీంద్రభారతిలో నేడు రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవస్థ మొత్తం సిద్ధమవుతోందని అన్నారు. అందుకే ఎస్ఐఆర్ పేరుతో కొత్త కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ స్పందించడం లేదని మండిపడ్డారు.

**కొడంగల్‌లో 81 వేల ఓట్లు**

తన నియోజకవర్గం కొడంగల్‌లో వలస వెళ్లిన వేలాది మంది పేదల ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్‌లో 81 వేల ఓట్లను అనామలీస్ జాబితాలో చేర్చారని తెలిపారు. ప్రస్తుత ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని అన్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లు అంటే మైనార్టీలవే అనుకోవద్దని సీఎం చెప్పారు. పేదలు, గిరిజనుల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో లౌకిక శక్తులు ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

**సారంపల్లి సేవలు చిరస్మరణీయం**

రైతుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటని సీఎం అన్నారు. రైతు సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం క్రమంగా తగ్గుతోందని పేర్కొన్నారు. కౌలు రైతులు, గిట్టుబాటు ధరలు సహా అనేక రైతు సమస్యలపై సారంపల్లికి అపారమైన అవగాహన ఉందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమాల పోరాటాల వల్లే కాంగ్రెస్ పలు చట్టాలు తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు.

# సర్పంచ్‌లకు మంత్రి సీతక్క గుడ్ న్యూస్..

ఈ మార్పు ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని ఆమె హామీ ఇచ్చారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్‌లో ఆదివారం 'సమర్థవంతమైన నాయకత్వం ద్వారా గ్రామ ప్రగతి' అనే అంశంపై సర్పంచుల కోసం నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఉప సర్పంచులకు చెక్ పవర్ కల్పిస్తూ తీసుకువచ్చిన చట్టం వల్ల కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యను ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, నిధుల విషయంలో ఎదురవుతున్న అవరోధాల వల్ల అభివృద్ధి పనులు ఆగకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులను ఉద్దేశించి మంత్రి పలు సూచనలు చేశారు. నాయకులుగా విమర్శలను, ఒత్తిళ్లను తట్టుకుని మానసికంగా దృఢంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో కేవలం మౌలిక వసతులు కల్పించడమే కాకుండా, ప్రజల్లో నైతిక విలువలను పెంపొందించడంపై కూడా దృష్టి సారించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన తొమ్మిది రకాల ఆదర్శ గ్రామ సూత్రాలను పాటించి, గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలని ఆమె సూచించారు.

# బీజేపీకి అన్నింట్లో రాజకీయాలే కావాలంటూ కోమటిరెడ్డి ధ్వజం

తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన వెంటనే సభలో బీజేపీ సభ్యుల గందరగోళంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను ప్రారంభించగానే, బీజేపీ ఎమ్మెల్యేలు 22-ఏ నిషిద్ధ భూముల అంశంపై తక్షణమే చర్చ చేపట్టాలని పట్టుబడుతూ ప్లకార్డులతో సభాప్రాంగణంలోకి దూసుకెళ్లారు. స్పీకర్ కల్పించుకుని... బీఏసీ సమావేశంలో చర్చించి 22-ఏపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అయినప్పటికీ బీజేపీ సభ్యులు తగ్గలేదు. భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలంటూ బీజేపీ సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. మరోవైపు, బీజేపీ సభ్యుల తీరుపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "సభలో ఏ అంశంపైనైనా సుదీర్ఘంగా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటే, బీజేపీ నాయకులకు మాత్రం అన్నింట్లో రాజకీయాలే కావాలి" అని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. లక్ష కోట్ల మేర భారీ అవినీతి జరిగిందని, దానిపై సీబీఐ విచారణ జరిపించాలని ఏడాది క్రితం లేఖ రాసినా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్‌తో లోపాయికారీగా కుమ్మక్కై విచారణ జరగకుండా బీజేపీ అడ్డుపడుతోందని సంచలన ఆరోపణలు చేశారు. కాళేశ్వరం అవినీతి బయటకు రాకుండా స్వయంగా ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలే అడ్డుపడుతున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు. మరో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సభకు బీజేపీ సభ్యులు సహకరించాలని విన్నవించారు. ప్రొసీజర్ ప్రకారం సభ నడవాలని అన్నారు. 22-ఏపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

# ఇది దుశ్శాసన సభ.. మహిళా నేతల జుట్టు పట్టుకుని ఈడ్చేస్తారా?

**శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళితే ఉక్కుపాదం మోపారన్న కేటీఆర్**

**తాము ఎలాంటి అన్‌పార్లమెంటరీ భాష మాట్లాడలేదని వెల్లడి**

**ఈ దాడి వెనుక రేవంత్ రెడ్డి కుట్ర ఉందని ఆరోపణ**

ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు అసెంబ్లీకి వెళ్లిన ప్రతిపక్ష సభ్యులపై పోలీసులు అత్యంత కిరాతకంగా వ్యవహరించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి 1000 రోజులుగా పాలన సాగిస్తోందని, దీనిపై శాంతియుతంగా నిరసన



తెలిపేందుకు వెళ్తే తమపై ఉక్కుపాదం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నిరసన తెలిపినట్లే తాము కూడా నిరసన తెలిపేందుకు యత్నించామని, తాము ఎలాంటి అన్‌పార్లమెంటరీ, నికృష్టమైన భాష మాట్లాడలేదని స్పష్టం చేశారు. గతంలో వైఎస్సార్, కిరణ్‌కుమార్ రెడ్డి కేబినెట్లలో మంత్రులుగా, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా పనిచేసిన అత్యంత అనుభవజ్ఞురాళ్లు, సౌమ్యులైన సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు దారుణం అంటూ కేటీఆర్ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవైపు రాహుల్ గాంధీ ఢిల్లీలో 'స్మాష్ ది పాట్రియార్కీ' అంటూ మహిళా సాధికారతపై గొప్పలు చెప్తారు. కానీ ఇక్కడ రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి రాకముందే మంత్రులుగా పనిచేసిన సీనియర్ మహిళా నేతల జుట్టు పట్టుకుని, గొంతు పిసికే ప్రయత్నం చేశారు" అని నిలదీశారు. పోలీసులు సునీతా లక్ష్మారెడ్డి చీర పట్టుకుని లాగుతుంటే... కోవ లక్ష్మి అడ్డుకోకపోయి ఉంటే తీవ్ర ప్రమాదం జరిగి ఉండేదని, ఈ ఘటనతో సునీతమ్మ కంటనీరు పెట్టుకోవడం చూస్తే ఇది శాసనసభలా కాకుండా దుశ్శాసన సభలా మారిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీనియర్ నాయకురాళ్ల పట్ల జరిగిన ఈ దాడి, అనాగరిక ప్రవర్తన వెనుక స్పష్టంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర ఉందే తప్ప మరొకటి కాదని కేటీఆర్ ఆరోపించారు.

## అసెంబ్లీలో ఊహించని పరిణామం..

తెలంగాణ అసెంబ్లీలో సోమవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. సభా కార్యకలాపాలు కొనసాగుతున్న సమయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీవ్ర భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపణలు రాగా, దీనిపై సభలో చర్చ జరుగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఉదయం అసెంబ్లీ వెలుపల తాతా మధు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు సభలో తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌ను ఉద్దేశించి అభ్యంతరకరమైన భాషను ఉపయోగించడం చట్టసభల గౌరవాన్ని దెబ్బతీయడమేనని సీఎం అన్నారు. తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సభాపతికి జరిగిన అవమానం సభ్య సమాజానికి జరిగిన అవమానమని రేవంత్ రెడ్డి అన్నారు. ఇలాంటి భాషను చట్టసభల్లో సహించకూడదని స్పష్టం చేశారు. బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా తాతా మధు వ్యాఖ్యలను ఖండించారు. స్పీకర్‌పై అనుచిత భాష ఉపయోగించిన సభ్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న సమయంలో ప్రసాద్ కుమార్ భావోద్వేగానికి గురయ్యారు. ఛైర్‌లో ఉండగానే కన్నీళ్లు పెట్టుకున్నారు. దీంతో సభలో ఒక్కసారిగా ఉద్విగ్న వాతావరణం నెలకొంది. మంత్రి సీతక్క కూడా ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. స్పీకర్ తల్లిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు బాధాకరం అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ భావోద్వేగానికి గురయ్యారు. అణగారిన వర్గాల నుంచి వచ్చిన వ్యక్తులు అత్యున్నత పదవుల్లో ఉండటాన్ని కొందరు ఓర్వలేకపోతున్నారని బీఆర్ఎస్‌పై విమర్శలు చేశారు. తాతా మధును వెంటనే సస్పెండ్ చేయాలని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలని కోరారు.

## నేను స్పీకర్‌ను, ఛైర్మన్‌ను దూషించలేదు..

అసెంబ్లీ స్పీకర్ ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. మధు చేసిన వ్యాఖ్యలు సరికాదంటూ అధికార పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో తాతా మధు మాట్లాడుతూ... శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలను ఉద్దేశించి తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, స్పీకర్ స్థానమంటే తనకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో తనపై కాంగ్రెస్ పార్టీ కావాలనే దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల, ప్రజాప్రతినిధుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, తన ప్యాంటు లాగి గొంతు నొక్కేందుకు యత్నించిన పోలీసు అధికారులపై మాత్రమే తాను ఆగ్రహం వ్యక్తం చేశానని, తీవ్ర అసహనంతో అన్న మాటలను స్పీకర్‌కు ఆపాదిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు..

అసెంబ్లీ సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉదంతంపై రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణలో భాగంగా, మహిళా ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను గుర్తించాలని ఆదేశించింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఉదయం అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## తెలంగాణలో 'ఎస్ఐఆర్' గడువు మరోసారి పొడిగింపు

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమం గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 7వ తేదీ వరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు సవరించిన షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసింది. గతంలో పొడిగించిన షెడ్యూల్ ప్రకారం ఈ గడువు సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉంది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు మరింత సమయం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి వేర్వేరుగా లేఖలు రాశారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం, గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కొత్త షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 7 వరకు అభ్యంతరాలను స్వీకరించి, వాటిని పరిష్కరించిన అనంతరం నవంబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈసీ నిర్ణయంతో కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే వారికి, అలాగే జాబితాలో తప్పులను సరిదిద్దుకోవాలనుకునే వారికి అదనపు సమయం లభించినట్లయింది.

## ఉద్యోగాల పేరుతో మోసం

ప్రముఖ యూట్యూబర్ నందనను శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమెపై ఇప్పటికే లుకౌట్ నోటీసులు పెండింగ్‌లో ఉండటంతో విమానాశ్రయంలో ఆమెను గుర్తించి అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. నందన, ఆమె భర్త కలిసి లండన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ మోసంపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో భాగంగానే ఆమెపై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ క్రమంలో సోమవారం శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన నందనను ఇమ్మిగ్రేషన్ అధికారులు గుర్తించి, ఎయిర్‌పోర్ట్ పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే ఆమెను అదుపులోకి తీసుకుని, కేసు విచారణ చేస్తున్న ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

# హామీలు అమలు చేయాలి- ప్రభుత్వ ఆస్తులు కాపాడాలి

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 7**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగిత్యాల కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, పెట్రోల్ బంక్‌ల పేరుతో జరుగుతున్న భూవినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వే నంబర్ 138లోని భూమి, కొత్త బస్‌స్టాండ్ వద్ద భూమి విషయంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ఆక్రమణకు గురైన ప్రభుత్వ, మున్సిపల్ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ద్రప్రకృతి వనరుల అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని, చెరువుల కబ్జాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. తిమ్మాపూర్ ముప్పరపు చెరువు కబ్జాపై పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు



స్పందించలేదని జీవన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ హామీల అమలుపై నిరసనగా నల్ల దుస్తులతో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ నాయకులు కలెక్టరేట్ వద్ద మెరుపు ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యేలను వెంటనే విడుదల చేసి అసెంబ్లీలోకి అనుమతించాలని డిమాండ్ చేశారు. కాగా, బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల హామీలు కాగితాలకే పరిమిత మయ్యాయని విమర్శించారు. ఉద్యోగ క్యాలెండర్ హామీ జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మారిందని ఆరోపిం చారు. జిల్లాలోని గుట్టలు, సహజ వనరులను కాపాడాలని డిమాండ్ చేశారు.

# కనీస వేతనాల సలహా మండలిలో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

**-సీఐటీయూ ఆధ్వర్యంలో దమ్మపేటలో ప్లకార్డులతో నిరసన**

**తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 7**

దమ్మపేట: కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కనీస వేతనాల సలహా మండలిలో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ వంటి ప్రధాన కేంద్ర కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం దమ్మపేటలో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన కార్మిక సంఘాలను విస్మరించడం సరికాదు కార్మికుల హక్కులను అణచివేయలేరు. కనీస వేతనాల మండలిలో సీఐటీ యూకు ప్రాతినిధ్యం కల్పించాలి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ప్రధాన కార్మిక సంఘాలను పక్కనపెట్టి కేంద్ర ప్రభుత్వం తనకు అనుకూలమైన సంఘాలతో సలహా మండలిని ఏర్పాటు చేసుకోవడం కార్మికులకు అన్యాయం చేయడమేనన్నారు. ఈ విధానం ద్వారా కార్మికుల వేతనాలను అణిచివేసేందుకు, యాజమాన్యాలకు అనుకూలమైన




విధానాలను చట్టబద్ధం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. సీఐటీయూను కనీస వేతనాల సలహా మండలి నుంచి తప్పించినంత మాత్రాన దేశంలోని కోట్లాది మంది కార్మికుల సమస్యలను, వారి హక్కుల కోసం సాగుతున్న పోరాటాలను అణచివేయలేరని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరిపై కార్మికులను సంఘటితం చేసి, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. కేంద్ర కనీస వేతనాల సలహా మండలిలో సీఐటీయూతో పాటు ఇతర ప్రధాన కార్మిక సంఘాలకు తక్షణమే ప్రాతినిధ్యం కల్పించాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, నరసయ్య, వీర్రాజు, శ్రీను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షణను ప్రారంభించిన సురేష్ ఆత్మరామ్

**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

కరీంనగర్ జిల్లాలోని హవేలీ కొత్తపల్లి గ్రామం చిన్నగుట్టపై ఉన్న శ్రీ వెంకటేశ్వర ఆలయం చుట్టూ ఏకాదశి సందర్భంగా గిరిప్రదక్షిణను ఈరోజు శ్రీ సురేష్ ఆత్మ రామ్ గారు ఆలయము లో పూజలు ముగించి మరియు గోమాత చుట్టు ప్రదక్షిణ చేసి కార్యక్రమమును ప్రారంభించినారు ముఖ్యంగా మన హిందూ మతం గురించి భారతదేశంలో ఉన్న అన్ని కులాలకు మతాలకు అతీతంగా మన భారతీయులు ముఖ్యంగా దైవభక్తి అలవర్చుకోవాలని అతను సూచించడం జరిగింది. రోజు రోజుకు హిందువులు దేవాలయాలను పూజించడం తగ్గిపోవడం ఉంటుంది మన యొక్క దేవాలయాలు భూములు అన్యాక్రాంతమవుతున్నాయి కావున మనమందరము ఐక్యంగా ఉండి ముందుకు వెళ్లాలని సూచించడం జరిగింది ప్రతిరోజు ఏదో ఒక టెంపుల్ ను దర్శించుకుని మన యొక్క దైవభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఎక్కడైతే గవర్నమెంట్ భూమి ఉంటుందో చెట్టుగానే పుట్టగానే కనబడితే అక్కడ మనము ఒక దేవుని ఫోటో పెట్టి అక్కడ గుడి ఏర్పరచుకునే ఆలోచన మనలో కలగాలని చెప్పారు వచ్చే ఏకాదశికి పాఠశాలలో చదువుకునే



పిల్లలందరికీ ఇదే టెంపుల్ కు పిలిపించుకొని పిల్లల్లో దైవభక్తిని పెంపొం దించాలని మనందరం కంకణం కట్టుకొని తీసుకురావాలని కోరారు ప్రతి పిల్లవానికి ఒక బుక్కు ఒక పెన్ను వాళ్ళకి ఇచ్చి దైవభక్తి గురించి వాళ్లకు నేర్పించాలి అని చెప్పడం జరిగింది ఇట్టి ప్రోగ్రాంలో కరీంనగర్ నుండి చాలామంది భక్తులు దాదాపుగా 500 నుంచి 1000 మంది పాల్గొనడం జరిగింది. కేవలము ఒక్క మెసేజ్ ద్వారా ఇంత మంది వచ్చి గిరిప్రదక్షిణలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని కను కొనియాడారు ఈ ప్రోగ్రాంకు శ్రీనివాసుల గ్రూపు రాష్ట్ర అధ్యక్షులు ఉకంటి శ్రీనివాస్ రెడ్డి టెంపులు కమిటీ మెంబర్లు కొత్తపల్లి గ్రామ లో ఉన్న భక్తజన మండలి వారు గ్రామ ప్రజలు ఇందులో పాల్గొని స్వామివారి ప్రదక్షిణను విజయవంతంగా ముగించుకోవడం జరిగింది.

# అరెస్టులకు నిరసనగా బీఆర్ఎస్ ఆందోళన

**-గాజులరామారంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7:**

అసెంబ్లీలోకి వెళ్లకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ శ్రేణులు గాజులరామారంలో ఆందోళన చేపట్టాయి. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై నిరసనగా నల్ల దుస్తులు ధరించి కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గాజులరామారం మహాదేవపురం చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి




రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని, అసెంబ్లీ సమావేశాలను మరో 30 రోజులు పొడిగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గాజులరామారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.



మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కస్తూరి బాలరాజ్, పెద్దబల్ అంజన్‌గౌడ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్ షూస్ పంపిణి చేసిన సర్పంచ్ ఋషింద్ర



**సారంగాపూర్, సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల్ నాగునూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు వచ్చిన ఉచిత షూస్ యూనిఫామ్స్ ను గ్రామ సర్పంచ్ దామెర ఋషింద్ర శంకర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని సమాజంలో మంచి పేరు ప్రాఖ్యతలు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాషా తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలుపై బీఆర్ఎస్ ప్రజావాణి ఫిర్యాదు

**-6 గ్యారంటీలు, 420 హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం**




**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలుపై స్పష్టత లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఎన్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ సర్కిల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు అధికారులకు వినతిపత్రం సమర్పించనున్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేయనున్నారు. ఆరు గ్యారంటీల అమలుతో పాటు 420 హామీలపై ప్రభుత్వం స్పష్టమైన వివరాలు వెల్లడించాలని కోరనున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ తమ పోరాటాన్ని కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ నిజామోద్దీన్..**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 07**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ నిజామోద్దీన్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు నిత్యావసర సరుకులతో పాటు సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగు తున్నాయని పేర్కొన్నారు.

# శాంతియుత నిరసనలు చేస్తే దాడులా

**-ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాపాడాలి**

**ముధోల్:07సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

హైదరాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పాలనపై శాంతియుత నిరసనలు చేస్తే దాడులు చేయడం సరికాదని బాసర మండల బిఆర్ఎస్ కన్వీనర్ కోర్వ శ్యామ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన బాసరలో నాయకులతో కలిసి రహదారిపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించడం ఏమిటని ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ను కాపాడాలన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లపై గాయాలు కావడం తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డి వహించి తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కార్యకర్తలు పాల్గొన్నారు



# ఆలయాల్లో భక్తుల పూజలు

ముధోల్:07సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తులు సోమవారం ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలను చేశారు. శ్రావణ మాసంలో చివరి సోమవారం కావడంతో మండల కేంద్రంలోని జటా శంకర, శ్రీ పశుపతినాథ్ ఆలయాల్లో వేద పండితుల ఆధ్వర్యంలో శివునికి బిల్వర్చన, పువ్వులతో అందంగా ముస్తాబు చేసి అన్న పూజ కార్యక్రమాన్ని నిర్వహింపజేశారు. దీంతో కుబీర్ మండలంలోని సాంగ్వి గ్రామానికి చెందిన శిరీష- సూర్యవంశీ చంద్రకాంత్ పటేల్ దంపతులు శివునికి అభిషేక పూజలను చేసి మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలకు వచ్చిన భక్తులు అన్నదానం లో పాల్గొన్నారు. శ్రావణమాసంలో చివరి సోమవారం కావడంతో ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి.

## ఘనంగా మంతెన శాంతారావు గృహప్రవేశం

-సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా నాయకులు

కొత్తగూడెం: సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక)



నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా నాయకులు మంతెన శాంతారావు నూతన గృహప్రవేశం సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. సత్యనారాయణ స్వామి వ్రతం అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా నాయకులు పాల్గొని స్వామివారికి అక్షంతలు సమర్పించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంతెన శాంతారావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన గృహంలో సుఖసం తోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్, ఉబ్బనపల్లి కాశయ్య, జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దడిగాల మల్లేష్, జంపాల తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు సంఘం నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమం భక్తిశ్ర ద్ధలతో, ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది.

## విద్యుత్ షాక్ తో మేక మృతి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన మోతే నర్సింలు కు చెందిన మేక ఆదివారము రోజున సాయంత్రం విద్యుత్ షాక్ తో మృతి చెందింది ప్రమాదవశాత్తు పంట పొలాల్లో వైరు తెగి కిందపడి ఉండడంతో అట్టి వైర్లు తగిలి మేక మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు తనది నిరుపేద కుటుంబమని చనిపోయిన తన మేకకు విద్యుత్ అధికారులు ఆర్థిక సాయం అందించాలని కోరారు.

## ఆలయాల్లో శ్రావణ మాస సందడి

-భక్తుల ప్రత్యేక పూజలు



తానూర్:07సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని బాలాజీ గుట్ట ఆలయంలో భక్తులు సోమవారం ఉదయం నుంచి భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజ చేసి,అభిషేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో సదూర ప్రాంతాల నుంచి తరలి రావడంతో ఆలయం సందడిగా మారింది. దర్శనం కోసం క్యూలో బారులు తీరారు. దర్శించుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం ప్రాంగణం భక్తులు, భజన కార్యక్రమంతో, సందడితో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలి




-420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల అమలుకు బీఆర్ఎస్ డిమాండ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7:

కుత్బుల్లాపూర్: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆరో రోజు వివిధ సర్కిల్ కార్యాలయాల వద్ద ఆందోళన నిర్వహించారు. చింతల్, జీడిమెట్ల, గాజులరామారం, దుండిగల్, కొంపల్లి, నిజాంపేట్ సర్కిల్ కార్యాలయాల ఎదుట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. అనంతరం ఆయా కార్యాలయాల అధికారులను కలిసి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు.

**జీడిమెట్ల లో..**

జీడిమెట్ల సర్కిల్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు ఉప కమిషనర్ శంకర్‌సింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**చింతల్ లో..**

చింతల్ సర్కిల్ కార్యాలయంలో రంగారెడ్డినగర్, చింతల్, జగద్గిరిగుట్ట డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఉప కమిషనర్ స్పందనను కలిసి వినతిపత్రం సమర్పించారు.

**గాజులరామారంలో..**

గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో గాజులరామారం, సూరారం డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఉప కమిషనర్ వెంకట్రాములును కలిసి సంక్షేమ పథకాల అమలుపై వినతిపత్రం అందజేశారు.

**కొంపల్లిలో..**

కొంపల్లి సర్కిల్ కార్యాలయంలో కొంపల్లి, దూలపల్లి, సుభాష్‌నగర్ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు ఉప కమిషనర్ లావణ్యను కలిసి తమ డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**దుండిగల్‌లో..**

దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో బహదూర్‌పల్లి, బౌరంపేట్, దుండిగల్ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఉప కమిషనర్ మణికరణ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

**నిజాంపేట్‌లో..**

నిజాంపేట్ సర్కిల్ కార్యాలయంలో బాచుపల్లి, ప్రగతినగర్, నిజాంపేట్, బండారి లేఅవుట్ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు ఉప కమిషనర్ మణికరణ్‌ను కలిసి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

**హామీలు అమలు చేయాలి**

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో జాప్యం చేస్తోందని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, స్కూటీ వంటి హామీలను అమలు చేయడంతో పాటు మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. రైతులకు ప్రతి పంటకు రైతుభరోసా, ఎరువుల కొరత లేకుండా సరఫరా, పంటలకు బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు వార్షిక ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందించడంతో పాటు ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యాభరోసా కల్పించి, పెండింగ్ ఫీజు బకాయిలను చెల్లించాలని కోరారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12 వేల ఆర్థిక సాయం, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు నెలకు రూ. 4 వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విద్యార్థి, యువజన, రైతు వర్గాలకు ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేయాలని కోరారు. బస్తీల్లో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ హామీల అమలుపై ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ తమ పోరాటాన్ని కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా డివిజన్ల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ శాసనసభ్యులపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

-వినోదన్న సైన్యం అధ్యక్షులు ఎగదండి రవి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7

సోమవారం రోజున ప్రారంభం అయిన అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లను అసెంబ్లీ వద్ద అడ్డుకొని అసెంబ్లీ లోపలికి వెళ్లకుండా వారిపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికె అవమానం ప్రజలు తమ ఓటుతో ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల గొంతును అసెంబ్లీలో వినిపించకుండా గడప దగ్గరే అడ్డుకోవడం నీచమైన చర్యగా పరిగణిస్తూ ప్రజాస్వామ్యం ప్రజల సమస్యలను సభలో ప్రస్తావించాల్సిన ఎమ్మెల్యేలకు అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం వ్యవహరించడం ప్రజల తీర్పును అవమానించడమే అవుతుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మా ప్రశ్న ఒక్కటే - ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలను చూసి ఎందుకు భయపడుతున్నారని వినోదన్న సైన్యం అధ్యక్షులు ఎగదండి రవి వ్యాఖ్యానించారు ప్రజాసమస్యలపై గళం విప్పుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రభుత్వం సమాధానం చెప్పలేక ఇలా "




ప్రజల ఓటుతో గెలిచిన గొంతులను నొక్కుతున్నారు

కానీ ప్రజల ప్రశ్నలను అడ్డుకోలేరు మహిళా శాసనసభ్యురాలను అని కూడా చూడకుండా ఈడ్చుకుంటూ తీసుకువెళ్లడం అత్యంత దారుణం ప్రజా పాలన పేరుతో ప్రజలపై దాడులు చేస్తున్నారు హరీష్ రావు లకు సమాధానం చెప్పలేని మీరు ఏకంగా తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి రావాలి అంటున్నారు వీరికే సమాధానం చెప్పలేని మీరు కేసీఆర్ ని ఎదుర్కొనే అంత దమ్ము వుందా?? అసలు నిజంగా రాజీనామా చేయాల్సింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి సోదరుడు కనీసం వార్డ్ మెంబర్ కాకపోయినా అతడికి గన్ మెన్ లను కల్పించి తెలంగాణ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నది నిజం కాదా?? 100 రోజుల్లో అమలు చేస్తాము అని చెప్పి 1000 రోజులు గడిచిన 6 గ్యారంటీలు అమలు చేయలేదు అబద్ధపు హామీలు చేసి ప్రజలను మోసం చేసిన మీరు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని వినోదన్న సైన్యం తరపున డిమాండ్ చేస్తున్నామని ఎగదండి రవి తెలిపారు

# అడ్డుకోవడం దుర్మార్గం

మంగపేట,సెప్టెంబర్ (తెలంగాణ పత్రిక)

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వం అడ్డుకోవడాన్ని నిరసిస్తూ మంగపేట మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కుదుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గంపోనీ గూడెం గ్రోమోర్ సమీపంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నించే హక్కు ఉందన్నారు. వారిని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని విమర్శించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గుండేటి రాజుయాదవ్, నూతిలకంటి ముకుందం, తాటి కృష్ణ, పప్పు వెంకట్ రెడ్డి, కర్రీ శ్యాంబాబు, కూర్బన్ అలీ, చిట్టీమల్ల సమ్మయ్య, బడిశా



నాగరమేష్, ధనలక్ష్మి, కాటూరి సుగుణ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై ప్రజావాణిలో బీఆర్ఎస్ వినతిపత్రం

**-కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం**

మంగపేట,సెప్టెంబర్07(తెలంగాణ పత్రిక)



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీల అమలుపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రాలు అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపు మేరకు మంగపేట మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు తాటి కృష్ణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ప్రజావాణిలో పాల్గొన్నారు. మండల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఎంపీడీవో, తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందజేశారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మహిళలు, యువత, నిరుద్యోగులు, పేద కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మంగపేట మండలంలోని గ్రామాల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ములుగు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్క నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ఇచ్చిన హామీలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగపేట మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని హామీలను మాటలకే పరిమితం చేయకుండా కార్యరూపంలో చూపించాలని కోరారు.ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేయడం సరికాదని, ఇకనైనా హామీలను అమలు చేసి ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు పప్పు వెంకట్ రెడ్డి, కూర్బన్ అలీ, చిట్టీమల్ల సమ్మయ్య, నూతిలకంటి ముకుందం, కర్రీ శ్యాంబాబు, కొమరం రామ్మూర్తి, గాదె శ్రీనివాసచారి, పూజారి శ్రీను, జిల్లా యువజన మాజీ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్, జిల్లా మహిళా నాయకురాలు ధనలక్ష్మి, కాటూరి సుగుణ, గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు నూనె లింగయ్య, రావుల రమణ, తుక్కని శ్రీనివాస్, మునిగేలా సాంబులు, రూప భద్రయ్య, పుల్లారావు, అయూబ్, బుట్టో, చల్లగురుగుల తిరుపతి, అచ్చ సత్యనారాయణ, తోలెం నర్సింహారావు, కోరం నర్సింహులు, గుడిసేవ నాగేశ్వరరావు, చక్రధర్, పంజాల సత్యం, సామ మధుకర్ రెడ్డి, దంతానపల్లి నరేందర్, పుల్లారపు రఘు, ఫోరోజ్, పోలేం తిరుపతి, వట్టం రాంబాబు, ఇట్టబోయిన సాంబయ్య, నర్సయ్య, యువజన నాయకులు రవి, రామస్వామి, సారయ్య, ఆది, సోషల్ మీడియా ఇన్‌చార్జీలు బీసా సాంబయ్య, గుడివాడ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్








**-ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతపై ప్రత్యేక దృష్టి.**
**-గోడౌన్ భవనం, భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్.**
**-సీసీ కెమెరాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల పనితీరుపై ఆరా.**
**-గోడౌన్ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి. జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7

ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు), వీవీప్యాట్ల భద్రత విషయంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా సోమవారం కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ముందుగా గోడౌన్‌కు ఉన్న సీల్‌ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఎన్నికల అధికారుల సమక్షంలో గోడౌన్‌ను తెరిపించి లోపలికి వెళ్లి ఈవీఎంలు, వీవీప్యాట్లు భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. యంత్రాల భద్రత, గోడౌన్‌లో చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం గోడౌన్‌ను తిరిగి సీల్ చేయించారు. గోడౌన్ భవనాన్ని కూడా జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భవనంలో ఎక్కడైనా లీకేజీలు ఉన్నాయా, భవనం పరిస్థితి సక్రమంగా ఉందా అనే అంశాలను పరిశీలించారు. అలాగే అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు అందుబాటులో ఉన్నాయా, అవి సక్రమంగా పనిచేస్తున్నాయా అనే విషయాలను పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గోడౌన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నియంత్రణ గదిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేస్తున్నాయా, గోడౌన్ పరిసర ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో నిఘా కొనసాగుతున్నదా అనే విషయాలను పరిశీలించారు. గోడౌన్ భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అనుమతి లేకుండా ఎవరూ గోడౌన్‌లోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు సంబంధించి నిర్దేశిత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు. గోడౌన్ తనిఖీకి సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ తనిఖీ రిజిస్టర్‌లో నమోదు చేసి సంతకం చేశారు. ఈ తనిఖీ లో కొత్తగూడెం ఆర్డీవో మధు,ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి లక్ష్మణ్ అగర్వాల్, ఆమ్ ఆద్మీ పార్టీ రాంబాబు, బి ఆర్ ఎస్ పార్టీ అనుదీప్, సి పి ఎం పార్టీ సలీం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది నవీన్, భద్రతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అష్ట పుష్కర ఘాట్ కు నిధులు మంజూరు చేయాలి

**--ప్రజావాణిలో కలెక్టర్ కు విన్నవించిన అష్ట సర్పంచ్**

ముధోల్:07సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



ముధోల్ మండలంలోని అష్ట గ్రామ పుష్కర ఘాట్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని సోమవారం అష్ట సర్పంచ్ రావుల లావణ్య – శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కు ప్రజావాణిలో విన్నవించారు. పవిత్ర గోదావరి పుష్కరాలు సమీపిస్తుండడంతో లక్షల మంది భక్తులు అష్ట గ్రామ పుష్కర ఘాట్ కు పుణ్య స్నానాలు ఆచరించడానికి వస్తుంటారు. బాసర గోదావరి నది వద్ద భక్తుల రద్దీ దృశ అష్ట పుష్కర ఘాట్ ఎంతో కీలకం. ఈ పుష్కర ఘాట్ కు ముధోల్ మండలంలోని 19 గ్రామాలతో పాటు తానూర్, లోకేశ్వరం, బైంసా తోపాటు పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర నుండి పుణ్యస్నానాలు ఆచరించడానికి వస్తుంటారని తెలిపారు. గత పుష్కరాల్లో ఎదుర్కొన్న సమస్యలు లోపాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా రవాణా సౌకర్యానికి ఐదు కిలోమీటర్ల రోడ్డును వేయాలని, ప్రస్తుతం పూర్తిగా రోడ్డు ధ్వంసమై రాకపోకలు ఇబ్బందులు ఉందన్నారు. రోడ్డుకు లైటింగ్ సిస్టం, ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను కేటాయించాలన్నారు. అదేవిధంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాలు, తాగునీటి, వైద్య శిబిరాలు నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని కోరారు. దీంతోపాటు పుష్కర ఘాట్ వద్ద పూడికతీత, శుభ్ర పరచడం, హైమాస్ పోల్స్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ నుండి అష్ట, కౌట, ఓని బాసర కు వెళ్లడానికి బీటీ రోడ్డు పనులను చేపట్టాలన్నారు. పుష్కర ఘాట్, పైన తెలిపిన సమస్యలకు నిధులు మంజూరు చేసి సంబంధిత జిల్లా అధికారులు గ్రామాన్ని సందర్శించి అభివృద్ధి పనులను చేపట్టాలని దరఖాస్తులు సర్పంచ్ కోరారు.

### చిన్న శంకరంపేట విలేఖరి దేవరాజును పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ జిల్లా ఇన్చార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 7

చిన్నశంకరంపేట మండలానికి చెందిన దిశ పత్రిక విలేఖరి దేవరాజ్ మూడు నెలల కిందట ప్రమాదానికి గురయ్యారు కాలు విరిగిపోవడంతో మంచానికి పరిమితమయ్యాడు ముందే వికలాంగుడు మందులులేక సతమతమవుతున్న తరుణంలో నేనున్నాను అంటూ ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడులా బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా బిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర నాయకులు కాంటారెడ్డి తిరుపతి రెడ్డి గారు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు ఆ కుటుంబం కంటారెడ్డి తిరుపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, లక్ష్మారెడ్డి. దుర్గపతి, తిగుల్ల స్వామి, గోపాల్ నాయక్, శేఖర్, రవి, యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు యువజన విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 90 లక్షల రూపాయల అవినీతి

**--బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**
**--జిల్లా కలెక్టర్ కు విన్నతి పత్రం**



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 7

చిన్నశంకరంపేట: మండలంలోని చందంపేట సొసైటీ అక్రమాలపై, సూరారం సొసైటీ బిల్డింగ్ రిపేరింగ్ల లో రూ.90 లక్షలు అవినీతి జరిగిందని, విచారణ జరిపించాలని బిజెపి పార్టీ అధికార ప్రతినిధి మల్లారెడ్డి సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ వినపత్రం అందించారు. సూరారం లోని పాత సొసైటీ బిల్డింగ్ రిపేర్ పేరుమీద అవినీతి జరుగుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ లేని బిల్డింగ్ కు డబ్బులు మంజూరు చేయడం చైర్మన్, సీఈవో ఇద్దరు కుమ్మక్కైనట్లు పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని డైరెక్టర్లు డిమాండ్ చేశారు.

## ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**– బీసీ ఎస్సి ఎస్టీ జాక్ డిమాండ్**




జగిత్యాల, సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ ఎస్సి ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వ వెంటనే విడుదల చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయాలని చూస్తూ రాష్ట్ర ప్రభుత్వం 14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండ పెండింగ్లో పెట్టిందని తక్షణమే బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సి ఎస్టీ జాక్ జిల్లా అధ్యక్షుడు మనాల కిషన్ ధర్మ సమాజ్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దువ్వాక శివ మహారాజ్, జేఏసీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి మ్యడబోయినీ రాజారాం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, శ్యామ్ సుందర్, డీస్పీ ఉపాధ్యక్షుడు బింగీ అరుణ్ నేత, జలజ, సామ్రాట్, గంగాధర్ ధర్మ సమాజ్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకపాక కొటేష్, డీస్పీ కోశాధికారి ఉపేంద్ర మహారాజ్, కార్యదర్శి బాలే అశోక్ ,బాబు మహారాజ్, బీర్పూర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రేష్ యాదవ్‌ను కలిసిన ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఎర్ర విజయ్‌రావు

**మేడ్చల్ సెప్టెంబర్ 7 తెలంగాణ పత్రిక:**



మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌ను మేడ్చల్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఎర్ర విజయ్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం మేడ్చల్ ప్రాంతంలోని ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వజ్రేష్ యాదవ్ దృష్టికి ఎర్ర విజయ్‌రావు తీసుకెళ్లారు. ఆటో కార్మికుల సంక్షేమం, వారి ఉపాధికి సంబంధించిన సమస్యలు, ప్రభుత్వం నుంచి అందాల్సిన సహకారం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరినట్లు ఎర్ర విజయ్‌రావు పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఐఎన్‌టీయూసీ నాయకులు, ఓం రాజ్, నాగులూరి సుధాకర్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## కుంటాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం 9 కోట్ల రూపాయల నిధులు

### మోడల్ స్కూల్ ను అప్డేట్ చేస్తూ పబ్లిక్ స్కూల్ గా మార్పు

**-వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక)**




కుంటాల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ను అప్ గ్రేడ్ చేస్తూ తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా మార్చి ప్రభుత్వం జీవో విడుదల చేయడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. ప్రభుత్వం జీవో విడుదల చేస్తూ పబ్లిక్ స్కూల్ మార్పు కోసం 9 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో అదనపు తరగతుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, ఇతరాత్ర సౌకర్యాలను మెరుగుపరచనున్నట్లు చెప్పారు. విద్యార్థులు ప్రైమరీ నుండి ఇంటర్ వరకు ఇక్కడే చదువుకోవచ్చని పబ్లిక్ స్కూల్ ఏర్పాటు మూలంగా విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుతాయి అన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు.



## మంగపేట పీహెచ్‌సీలో నిపుణుల వైద్య శిబిరం

**-120 మంది రోగులకు వైద్య సేవలు**

**మంగపేట,సెప్టెంబర్ 07(తెలంగాణ పత్రిక)**



ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలోని పీహెచ్‌సీ మంగపేటలో సోమవారం నిపుణుల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణులు డా. శ్రీశిత, సాధారణ వైద్య నిపుణులు డా. సాయి కృష్ణ, చిన్నపిల్లల వైద్య నిపుణులు డా. రవితేజ, నేత్ర వైద్య నిపుణులు డా. వైకుంఠం పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. పీహెచ్‌సీ సిబ్బంది సహకారంతో శిబిరానికి హాజరైన రోగులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వైద్య పరీక్షలు, పరిశోధనలు చేపట్టారు. పరీక్షల అనంతరం రోగుల ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్యులు సూచనలు అందించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన మొత్తం 120 మంది ఓపీ రోగులకు నిపుణులైన వైద్యులు వైద్య సేవలు అందించారు. నిపుణుల వైద్య శిబిరం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఒకే చోట వివిధ విభాగాల వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## జీసీసీ గోదాములో శిక్షణ కలెక్టర్ తనిఖీ

**-నిల్వలు, రికార్డుల నిర్వహణపై పరిశీలన**

**తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 7**



దమ్మపేట: మండల కేంద్రంలోని గిరిజన సహకార సంస్థ మండల స్థాయి సరుకుల నిల్వ కేంద్రాన్ని శిక్షణ కలెక్టర్, తహసీల్దార్ మద్దినేని మురళి సోమవారం తనిఖీ చేశారు. నిల్వ కేంద్రంలో ఉన్న సరుకుల నిల్వలను పరిశీలించడంతో పాటు వాటికి సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సరుకుల నిల్వలు, రాకపోకలు, పంపిణీ వివరాలను నమోదు చేస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. నిల్వ కేంద్రంలో అందుబాటులో ఉన్న సరుకుల వివరాలను పరిశీలించి, వాటి నిర్వహణ తీరుపై సిబ్బందితో చర్చించారు. సరుకుల నిల్వలు, పంపిణీ వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని, నిల్వల్లో తేడాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సరుకుల నిర్వహణ, రికార్డుల నమోదు సక్రమంగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో గిరిజన సహకార సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన పల్లె కవిత- శ్రీనివాస్

**-పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.. కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి పల్లె కవిత శ్రీనివాస్ సోమవారం రోజున భూమిపూజ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రాజేందర్ తో పాటు మాజీ జెడ్పీటీసీ మల్లు నర్సాగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్, పర్స హనుమాన్లు, ఈవో వినీల్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు హమీద్, లక్కం నాంపల్లి, వేషాల వెంకటి హాజరయ్యారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పూర్తిస్థాయిలో అందలేదని ఆరోపించారు. ప్రస్తుతం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు లబ్ధిదారులకు సహకారం అందిస్తామని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ సందర్భంగా పల్లె కవిత-- శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కూర సురేష్ పటేల్ వార్డు సభ్యురాలు అక్కపల్లి లతా ఏఎంసి డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్ యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్ టేకుమల్ల ప్రవీణ్ వేషాల రామచంద్రం వేశాల దేవయ్య పల్లె బాలయ్య తోటి మిత్రులు అబ్దుల్ రహీం టేకుమల్ల రమేష్ సిరిపురం అంజయ్య తోపాటు వివిధ పార్టీల నాయకులు స్థానికులు పాల్గొన్నారు

# నల్లచొక్కాలపై పోలీసు పంజా!

**-ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకోవడంపై తీవ్ర దుమారం**

**-కాంగ్రెస్ సర్కార్‌ది ద్వంద్వ వైఖరి..**

**-ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారన్న ఆరోపణలు ప్రజా ఆగ్రహాన్ని పోలీసులతో అణచలేరు**

**-శేరిలింగంపల్లి ఉద్యమ నేత చిర్రా రవీందర్ యాదవ్**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబరు 07, (తెలంగాణ పత్రిక)**




ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు నల్లచొక్కాలతో శాసనసభకు హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడంపై రాజకీయ దుమారం రేగుతోంది. ప్రతిపక్ష ప్రజాప్రతినిధులపై పోలీసులు వ్యవహరించిన తీరును శేరిలింగంపల్లి ఉద్యమ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. నల్లచొక్కా వేసుకోవడమే నేరమా? అని ప్రశ్నించిన ఆయన.. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతిపక్ష హక్కును అడ్డుకునే అధికారం ఎవరు ఇచ్చారని నిలదీశారు. పార్లమెంటుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నల్ల టీషర్ట్‌తో వెళ్లవచ్చని, అదే తరహాలో రాష్ట్ర శాసనసభకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నల్లచొక్కాలతో వస్తే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు.

**హామీలు అమలు చేయలేక.. ప్రతిపక్షంపై ఉక్కుపాదమా?**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని రవీందర్ యాదవ్ ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షం ప్రశ్నలు సంధిస్తుంటే వాటికి సమాధానం చెప్పకుండా పోలీసుల ద్వారా నిరసనలను అడ్డుకోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతును అణచివేస్తే సమస్యలు పరిష్కారం కావు.. ప్రజల ఆగ్రహం మరింత పెరుగుతుంది అని హెచ్చరించారు. మహిళా ఎమ్మెల్యే పట్ల పోలీసుల వ్యవహారంపై ఆగ్రహం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చీరను పోలీసులు లాగిన ఘటనపై రవీందర్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలచే ఎన్నుకోబడిన మహిళా ఎమ్మెల్యేతో పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత అభ్యంతరకరమని అన్నారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు గాయాలు కావడం, తోపులాటలో వారు కిందపడే పరిస్థితి రావడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట.. ప్రతిపక్షంలో మరో మాట?**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక న్యాయం.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో న్యాయం అనే వైఖరిని అవలంబిస్తోందని రవీందర్ యాదవ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో అధికార పక్షంతో పాటు ప్రతిపక్షానికీ సమాన హక్కులు ఉంటాయని గుర్తు చేశారు. ప్రతిపక్షం చేసే నిరసనలను పోలీసు బలంతో అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వంపై వస్తున్న ప్రశ్నలకు సమాధానం దొరకదన్నారు. ల్లచొక్కాలను ఆపగలరు.. ప్రజాగ్రహాన్ని కాదు! పోలీసులతో నల్లచొక్కాలను అడ్డుకోవచ్చు.. కానీ ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహాన్ని మాత్రం అడ్డుకోలేరు అని చిర్రా రవీందర్ యాదవ్ హెచ్చరించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే వాటిని అణచివేయడం కాకుండా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. ప్రజల ప్రశ్నలకు పోలీసుల బలంతో సమాధానం చెప్పడం కాదు.. పాలనతో సమాధానం చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు..

## సొంత పట్టా భూమిలో అక్రమంగా నిర్మాణాలకు సర్పంచ్ పలువురు పన్నాగం

**- ప్రజావాణిలో బాధితుడు పిర్యాదు**

**జగిత్యాల, సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక):**





జగిత్యాల జిల్లా మల్యాల మండల్ నూకపల్లి గ్రామానికి చెందిన మారంపల్లి నారాయణ సోమవారం ప్రజావాణిలో పిర్యాదు చేశాడు. తన సొంత పట్టా భూమి సర్వే నంబర్ (463) - 30 గుంటల భూమి కలదు. తన సొంత పట్టా భూమిని గ్రామ సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ తన అనుచరులైన మారంపల్లి గంగాధర్ నరసయ్య సైదులు అంజయ్య మర్రి లక్ష్మణ్ కనకట్ల నాంపల్లి తదితరులు తన యొక్క భూమిలోకి అక్రమంగా ప్రవేశించి పట్టా భూమిలోని హద్దురాళ్లను పోల్స్ వైరును ధ్వంసం చేశారని సుమారు లక్ష రూపాయల ఆర్థిక నష్టం కూడ జరిగిందని తెలిపారు. ఇట్టి భూమి నూకపల్లి గ్రామ పంచాయతీకి చెందినదని ఏలాంటి ఆధారాలు లేకుండ దౌర్జన్యంగా నా భూమిలో హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేసినారని బాధితుడు వాపోయాడు. సెప్టెంబర్ 6 ఆదివారం నాడు నా యొక్క పట్టా భూమీలో అక్రమంగా చొరబడి గద్దె నిర్మించడానికి కాంక్రీట్ ఉసికే జేసీబీ తదితర సామాగ్రిని నా భూమిలో వేసి కందకం కూడ త్రావ్వి గద్దె నిర్మాణం చేస్తున్నారని తెలిపాడు. రేవెన్యూ అధికారులు పంచాయతీ అధికారులు పోలీసులు సమగ్ర విచారణ జరిపి శ్రీనివాస్ తన అనుచరులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరని అధికారులను వేడుకున్నాడు. వీరితో ప్రాణ భయం కూడ ఉందని నాకు ఏమన్నా జరిగితే సర్పంచ్ శ్రీనివాస్ పూర్తి బాధ్యుడని ప్రజావాణిలో కలెక్టర్ జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నాడు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టులకు నిరసనగా రాస్తారోకో

**-తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**

**నంగునూరు, సెప్టెంబర్ 7( తెలంగాణ పత్రిక):**





రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు వెళుతున్న బీఆర్ఎస్ పార్టీ శాసనసభా పక్ష నేత, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఆందోళన చేపట్టారు. మండల కేంద్రంలోని వివేకానంద సర్కిల్ వద్ద నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, పోలీసుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన ప్రజాప్రతినిధులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను అణచివేయడం సరికాదని, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో తమ వాణిని వినిపించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసిన ఎమ్మెల్యేలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో, ధర్నా కారణంగా కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాగుల సారయ్య, ఎడ్ల సోమిరెడ్డి, కోల రమేశ్ గౌడ్, సనాదుల బాల పోచయ్య, చౌడ చర్ల జయపాల్ రెడ్డి, పూల మహేందర్ గౌడ్, రేకులపల్లి సంతోష్ రెడ్డి, బద్దిపడగ కిష్టారెడ్డి, చింతల రాంరెడ్డి, బెదురు తిరుపతి, తిప్పని నాగేంద్రం, బొల్లు తిరుపతి, చింతల కిష్టయ్య, రచ్చ సిద్ధు, మ్యాక కనకయ్య, దేవులపల్లి కనకయ్య, అనగోని పరశురాములు గౌడ్, పులగూర్ల కనకారెడ్డి, ఎడ్ల నరసింహారెడ్డి, నరేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# కాంగ్రెస్ వైఫల్య పాలనకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డుపై ధర్నా

**-ఎంపీడీవోకు వినతిపత్రం**

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 7





వెయ్యి రోజుల కాంగ్రెస్ వైఫల్య పాలనకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ శాసన సభ్యులపై అసెంబ్లీ దగ్గర అనుచిత ప్రవర్తనపై చిన్నశంకరం పేట మండల కేంద్రంలో ని చేగుంట- మెదక్ రోడ్డుపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.'కాంగ్రెస్ బాకీ కార్డుల' పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎంపీడీవోకు మెమోరాండం సమర్పించారు చిన్నశంకరంపేట మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారుమాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేదెందుకు వెళుతున్న బి ఆర్ ఎస్ పార్టీ శాసనసభ్యులు శాసన మండలి సభ్యుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు వ్యవహరించిన తీరును పార్టీ అధ్యక్షులు పట్లోరి రాజు, నాయకుడు మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ ఖండించి ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం వారు . కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ప్రజలు నిచితంగా గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పట్లోరి రాజు, మాజీ సర్పంచ్ స్వతంత్ర కుమార్ గౌడ్, లక్ష్మారెడ్డి, పూలపల్లి యాదగిరి, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ కృష్ణ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, ఖాజాపూర్ నరేష్, సిద్ధి రాములు, తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజే నిర్వాహకులతో సమావేశం

**-11మంది డీజే నిర్వాహకుల బైండోవర్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక)





సోమవారం నిర్మల్ జిల్లా ఎస్పీ డా, జానకీ షర్మిల ఆదేశాల మేరకు సారంగాపూర్ మండలంలో రాబోయే గణేష్ ఉత్సవాల నేపథ్యంలో డీజే నిర్వాహకులతో సారంగాపూర్ ఎస్. ఐ శ్రీకాంత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు జారీ చేసిన సూచనలు, నిబంధనలను వారికి వివరించి, గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులకు సహకరించాలని సూచించారు. పరిమితికి మించి డీజే శబ్దాలు/బాక్స్ లు వినియోగించిన యెడల చట్ట రీత్యా చర్య తీసుకోబడును అని వివరించడం జరిగింది. మరియు రాత్రి 1000 గంటల తరువాత సౌండ్ సిస్టం వినియోగం పట్ల కూడా పరిమితులు ఉంటాయని తెలియపరిచారు. అలాగే, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీజే నిర్వాహకులని 11 మందిని ఎమ్మార్వో సారంగాపూర్ ముందు హాజరు పరిచి,బైండ్ఓవర్ చేశారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు...

# తల్లిదండ్రులను ఇంట్లోంచి గెంటేసిన కొడుకులపై కేసులు నమోదు

జగిత్యాల సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన రామంచ సాయబు భూమయ్య 87 మల్లవ్వ 85 అనే వృద్ధ తల్లి దండ్రులను అనారోగ్యాలతో భాదలు పడుతున్నప్పటికీ పోషించక వేధింపులకు గురిచేస్తు ఇంట్లోంచి వెళ్ళ గొట్టిన కనికరం లేని కొడుకులపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్ కుమార్ సాయంతో జగిత్యాల ఆర్డీఓ కు ఫిర్యాదు చేయగా కొడుకులపై వృద్ధ తల్లి దండ్రుల సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఆ వృద్ధ తల్లి దండ్రులు సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో విలేకరులకు తమ గోడును ఏడుస్తు వినిపించారు. మా ఇద్దరు కొడుకులకు ఎకరం భూమి ఇచ్చామని మేము కట్టుకున్న పాత ఇల్లు కూల్చి వేసి ఇద్దరు చెరో ఇల్లు కట్టుకున్నారని వారి ఇండ్లలో ఉంచుకోక పోషించక మమ్మల్ని వెళ్లగొట్టితే అదే గ్రామంలో ఉన్న చర్చిలో దుర్భర పరిస్థితుల్లో ఉంటూ బతుకుతున్నామని కన్న తల్లి దండ్రులమైన మాకు ఓ రెండు గదుల చిన్న ఇల్లు కట్టించి మాకు పోషణ వైద్య ఖర్చుల కింద ప్రతి నెల రూ. 20 వేలు ఇద్దరు కొడుకుల నుంచి ఇప్పించాలని ఇల్లు కట్టించే వరకు మాకు నివాస వసతి కల్పించాలని వారు ఆర్డీఓ ను కోరారు. ప్రతి రోజు మాకు భోజనం వసతి సౌకర్యాలు కల్పించి సాయం చేసిన సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన సాయంతో జిల్లా ఎస్ప కి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. వారి వెంట వృద్ధుల సంరక్షణ కాన్సిలియేషన్ అధికారులు పి.సి హన్మంత్ రెడ్డి, వి. ప్రకాష్ రావు, ప్రభుత్వం కమిటీ సభ్యులు కండ్ల గంగాధర్, పబ్బా శివానందం ఉన్నారు.

## కొత్తగూడెంలో ఎమ్మార్పీఎస్, మాదిగ మహాజన మహిళా జిల్లా సమావేశం: నూతన కమిటీ ఎన్నిక

భద్రాద్రి కొత్తగూడెం: సెప్టెంబర్ 07(తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ (MRPS) మరియు మాదిగ మహాజన మహిళా జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాజన మహిళా జిల్లా అధ్యక్షురాలిగా యంబడి భద్రకాళి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలిగా బొబ్బి భాగ్య మాదిగలు నూతనంగా ఎన్నుకోబడ్డారు. నూతన బాధ్యతలు స్వీకరించిన నాయకులు: మహాజన మహిళా జిల్లా అధ్యక్షురాలు: యంబడి భద్రకాళి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు: బొబ్బి భాగ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి: శ్రీకాకుల ధనలక్ష్మి ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధులు: కొడారి సంధ్య, కొచ్చర్ల కుమారి, బొజ్జ కళ్యాణి ఎమ్మార్పీఎస్ కార్యదర్శి: కొమ్ము బేబీ లతా ఎంఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: తెల్లం సమ్మక్క ఎంఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు: రజిత ఎంఎస్పీ అధికార ప్రతినిధులు: కొప్పుల నాగమణి, గుండె సుహాసిని, ధనలక్ష్మి ఎంఎస్పీ సీనియర్ నాయకురాలు: నగరకంటి మరియా ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ.. మాదిగ, అనుబంధ కులాల హక్కుల సాధనకు మరియు మహిళల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడతామని స్పష్టం చేశారు. జిల్లాలో సంఘ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ ములకలపల్లి రవి మాదిగతో పాటు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్ మాదిగ, కొత్తపల్లి సోమయ్య మాదిగ, ఇసనపల్లి కృష్ణ మాదిగ, కొమ్ము హుస్సేన్ మాదిగ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలనపై శాంతియుత నిరసనలు చేస్తే దాడులా



**-ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు కూడా లేదా??**

**-ప్రధాన రహదారిపై నిరసన తెలిపిన బిఆర్ఎస్ మండల నాయకులు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7

హైదరాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పాలనపై శాంతియుత నిరసనలు చేస్తే దాడులు చేయడం సరికాదని బాసర మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారిపై నాయకులతో కలిసి రహదారిపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించడం ఏమిటని ప్రజాస్వా మ్యంలో నిరసన తెలిపే హక్కును కాపాడాలన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లపై గాయాలు కావడం తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డి వహించి తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈకార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్ దమ్మన్నపేట సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి నాయకులు సింగారపు నాగరాజ్ గౌడ్ సురేందర్ రెడ్డి గ్యార దేవరాజు ఎగదండి స్వామి కొలనూరి వేణు పిట్ల బాబు దండవీని మీను బండ రమేష్ సుతారి బాలవ్వ ఎగదండి అర్జున్ ఏగదండి రవి ఇరిగి సందీప్ చిట్టంపల్లి బిక్షపతి పాపగారి శ్రీనివాస గౌడ్ హనుమంతరావు ధనరాజ్ వహీద్ దేవేందర్ హనుమంత రెడ్డి తో పాటు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# చందంపేటలో ఎస్ ఐ ఆర్ గ్రామసభ



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 7

చిన్నశంకరంపేట మండలం చందంపేటలో సర్పంచ్ నాయిని ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన ఎస్ఐఆర్ గ్రామసభ నిర్వహించారు. తహశీల్దార్ మాలతి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు సరైన పత్రాలు సమర్పించి జవాబివ్వాలని సూచించారు. 2002, ప్రస్తుత ఓటరు జాబితాల్లో వ్యత్యాసాలున్న వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జీపీఓ నాగరాజు, కార్యదర్శి సంతోష్‌కుమార్, బీకేఓఎస్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# దేవుని పడకల్, పడకల్ గ్రామాల్లో పోచమ్మ తల్లి మహోత్సవాలు

**-దేవుని పడకల్ గ్రామంలోని ఆలయ అభివృద్ధికి రూ.2.30 లక్షల సహకారం...**

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...**



తెలంగాణ పత్రిక (తలకొండపల్లి మండలం) సెప్టెంబర్ 07.

తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామం, పడకల్ గ్రామాల్లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో కలిసి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, TASK జ.ా.ా. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవుని పడకల్ గ్రామంలోని శ్రీ పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కోసం రూ.2,30,000 ఆర్థిక సహకారాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందించారు. ఆలయానికి అవసరమైన గ్రిల్స్‌తో పాటు ఇతర సౌకర్యాల కల్పన కోసం ఈ మొత్తాన్ని వినియోగించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని పడకల్ గ్రామం, పడకల్ గ్రామాల్లోని ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగిస్తానని తెలిపారు.శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో దేవుని పడకల్ గ్రామం, పడకల్ గ్రామాల ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రెండు గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

# దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు

**-ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ క్షమాపణ చెప్పాలి**

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాగుల కృష్ణ**



నంగునూరు, సెప్టెంబర్ 7(తెలంగాణ పత్రిక):

దళిత స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎస్సీ సెల్ నంగునూరు మండల అధ్యక్షుడు రాగుల కృష్ణ, సిద్ధిపేట జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు రాగుల కనకయ్య తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్యంలో స్పీకర్ పదవికి ప్రత్యేక గౌరవం ఉందన్నారు. అలాంటి రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిని దూషించడం సరికాదని అన్నారు. అసభ్య పదజాలం ఉపయోగించడం బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. ఇది దళితుల పట్ల వారి వైఖరిని తెలియజేస్తోందని అన్నారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. దళిత స్పీకర్‌ను అవమానించడం దళిత సమాజాన్ని అవమానించడమేనన్నారు. తాతా మధుసూదన్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పీకర్‌కు, దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు.

## శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నల్ల పోచమ్మ తల్లిఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 7:



చిన్న శంకరంపేట కేంద్రంలో నూతనంగా నిర్మించబడిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నల్ల పోచమ్మ తల్లి ఆలయ విగ్రహం ప్రతిష్ట వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి గారు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి గారు మాట్లాడుతూ, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తిరుపతిరెడ్డి గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఆకాష్ గౌడ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్దలు, యువకులు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హిందీ బోధనలో ప్రతిభకు జిల్లా ఉత్తమ అవార్డు..

-క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో మార్చాల జెడ్.పి.హెచ్.ఎస్ హిందీ ఉపాధ్యాయుడు నరసింహకు సత్కారం..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 07



కల్వకుర్తి మండలం మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నరసింహ సార్‌కు క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ హిందీ ఉపాధ్యాయ అవార్డు లభించింది. విద్యార్థులకు హిందీ సబ్జెక్టులో మెరుగైన బోధన అందిస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసినందుకు ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు.గత విద్యా సంవత్సరంలో పదో తరగతి హిందీ సబ్జెక్టులో ఐదుగురు విద్యార్థులు 97 మార్కులు సాధించగా, మరో ఐదుగురు విద్యార్థులు 96 మార్కులు సాధించడం విశేషం. విద్యార్థుల ప్రతిభకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, సులభమైన పద్ధతుల్లో హిందీ బోధిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడంలో నరసింహ ఉపాధ్యాయుడి కృషి కీలకంగా నిలిచింది.ఈ సందర్భంగా నరసింహ సార్‌కు జిల్లా ఉత్తమ అవార్డు లభించడంపై మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన సేవలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇదే స్ఫూర్తితో మరింత కృషి చేస్తూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఆకాంక్షించారు.

## గ్రామస్తులకు చట్టాలపై అవగాహనా సదస్సు

-డీఎల్ఎస్ఏ సెక్రటరీ జడ్జి హుస్సేన్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 07 (తెలంగాణ పత్రిక)

ఆదిలాబాద్ జిల్లా నేరేడిగొండ మండలం బుగ్గారం గ్రామంలో సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఎల్ఎస్ఏ సెక్రటరీ జడ్జి హుస్సేన్ మాట్లాడుతూ చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చిన్న చిన్న సమస్యలు కేసులు ఉంటే లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవాలని గ్రామస్తులను కోరారు అనంతరం గ్రామం నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసించకొని నీట్ ర్యాంక్ పొంది రిమ్స్ ఆదిలాబాద్ లో మెడిసిన్ సీటు సంపాదించిన గిరిజన రైతు బిడ్డ వర్ష ను శాలువాతో సన్మానించి చిరు జ్ఞాపికను అందించడం జరిగింది ఈకార్యక్రమంలో బోథ్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి కే సందీప్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ పంద్రం శంకర్ సర్పంచ్ రాథోడ్ కృష్ణ నాయక్ న్యాయవాదులు కుమ్మరి విజయ్ కుమార్ సిర్పూర్ మహేష్ ఉప సర్పంచ్ జాదవ్ జల్పత్ హెచ్ఎం క్రిష్ణవేణి జాదవ్ అంబారావు రిటైర్డ్ టీచర్ గ్రామస్తులు పాల్గొన్నారు

## అసెంబ్లీ ముట్టడి తీవ్రరూపం: దమ్మపేటలో మందలపల్లి జాతీయ రహదారి దిగ్బంధం







తెలంగాణ పత్రిక దమ్మపేట, సెప్టెంబర్ 7

?అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకుండా శాసనసభ్యుడిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి.మండలంలోని మందలపల్లి జాతీయ రహదారిపై పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో రాస్తారోకో చేపట్టి వాహనాల రాకపోకలను స్తంభింపజేశారు. శాసనసభ లోపలికి ప్రజాప్రతినిధులను వెళ్లనీయకుండా అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నల్ల దుస్తులు ధరించి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రజాప్రతినిధులపై పోలీసులు జరిపిన తోపులాటలో మాజీ మంత్రులు, శాసనసభ్యులు కేటీఆర్, హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, జగదీష్ రెడ్డిలు గాయపడటంపై దమ్మపేట మండల బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని, పోలీసుల వ్యవహార శైలిని ఎండగడుతూ ఆందోళన చేపట్టారు. రహదారిపై బైఠాయించి ఆందోళన చేస్తున్న పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి దమ్మపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్, మాజీ మండల ఉపాధ్యక్షుడు గాజులబోయిన యేసు బాబు, సర్పంచ్ కొమరం సుశీల, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, సీనియర్ నాయకులు రావుల శ్రీనివాసరావు, అబ్దుల్ జిన్నా, వెలుగుల మహేష్, రెడ్డిమల్ల నాగయ్య, యలమంచిలి చంద్రశేఖర్, కృష్ణ, శ్రీరాముల చక్రధర్ రావు, నియోజకవర్గ మాజీ యువజన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, మాజీ సహకార సభ్యుడు బుడే, వార్డు సభ్యులు గొల్ల భవానికృష్ణ, రూప రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, నాగరాజు, కాసిని శ్రీను, ఎస్సీ విభాగ నాయకులు మద్దెల పుల్లారావు, కొలికపోగు ధర్మ, బండి ప్రసాద్, తొగర్ల సురేష్, తొగర్ల వెంకటేశ్వరరావు, తోలేం మల్లేశ్వరరావు, పాశ్యం ప్రసాద్, బీసీ విభాగ నాయకులు తాళ్ల వెంకటేశ్వరరావు, పాకనాటి శ్రీను, సున్నం నరేందర్, దండబత్తుల కాంతారావు, బండి ప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ఓర్వలేక ప్రతిపక్షాల విమర్శలు

-కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి మేకల స్వామి...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 07



కల్వకుర్తి ముద్దుబిడ్డ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి మేకల స్వామి విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, రైతు రుణమాఫీ, రేషన్ కార్డుల పంపిణీ, ?500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అదేవిధంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా నియామక ప్రక్రియలు చేపట్టడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మేకల స్వామి అన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం ?3,24,234 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంబరాలు చేసుకుంటుంటే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి అని మేకల స్వామి అన్నారు. అభివృద్ధి శూన్యంగా ఉందని ఆరోపిస్తున్న ప్రతిపక్షాలకు ప్రజలు ఇప్పటికే తగిన బుద్ధి చెప్పారని, అయినప్పటికీ వారు ఇంకా అధికార మత్తులో ఉన్నట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కల్వకుర్తి ప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు. అభివృద్ధిని అడ్డుకునేలా విమర్శలు చేయడం మానుకుని, ప్రజలకు ఉపయోగపడే సూచనలు చేయాలని ప్రతిపక్షాలకు సూచించారు."కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతూనే ఉంటాయి. రానున్న రోజుల్లో కల్వకుర్తి మరింత అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది" అని మేకల స్వామి స్పష్టం చేశారు.

## ప్రజావాణిలో బీఆర్ఎస్ నిరసన: కాంగ్రెస్ వైఫల్యాలపై ఎంపీడీఓకు దరఖాస్తుల సమర్పణ

తెలంగాణ పత్రిక దమ్మపేట, సెప్టెంబర్ 7





కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తి విఫలమైందని ఆరోపిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొని దరఖాస్తులు సమర్పించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఆదేశాల మేరకు, నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యుడు మెచ్చా నాగేశ్వరరావు, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉప్పల వెంకటరమణ సూచనల ప్రకారం ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనా వైఫల్యాలపై చేపట్టిన నిరసనల చివరి అంకంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నాయకులు బిగ్గరగా నినాదాలు చేశారు. అనంతరం ప్రజావాణిలో అధికారులకు తమ వినతిపత్రాలను, దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దారా మల్లికార్జునరావు, మండల మాజీ ఉపాధ్యక్షుడు గాజులబోయిన యేసు బాబు, సర్పంచ్ కొమరం సుశీల, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, సీనియర్ నాయకులు రావుల శ్రీనివాసరావు, అబ్దుల్ జిన్నా, వెలుగుల మహేష్, రెడ్డిమల్ల నాగయ్య, యలమంచిలి చంద్రశేఖర్, కృష్ణ, శ్రీరాముల చక్రధర్ రావు, నియోజకవర్గ మాజీ యువజన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, మాజీ సహకార సభ్యుడు బుడే, వార్డు సభ్యులు గొల్ల భవానికృష్ణ, రూప రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, నాగరాజు, కాసిని శ్రీను, ఎస్సీ విభాగ నాయకులు మద్దెల పుల్లారావు, కొలికపోగు ధర్మ, బండి ప్రసాద్, తొగర్ల సురేష్, తొగర్ల వెంకటేశ్వరరావు, తోలేం మల్లేశ్వరరావు, పాశ్యం ప్రసాద్, బీసీ విభాగ నాయకులు తాళ్ల వెంకటేశ్వరరావు, పాకనాటి శ్రీను, సున్నం నరేందర్, దండబత్తుల కాంతారావు, బండి ప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో సమాధానం చెప్పలేక బయట రాజకీయాలు

-టీపీసీసీ కార్యదర్శి విమర్శలు దేవులపల్లి యాదగిరి

నంగునూరు, సెప్టెంబర్ 7(తెలంగాణ పత్రిక):



అసెంబ్లీలో సమాధానం చెప్పే ధైర్యం లేక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బయట రాద్ధాంతం చేస్తున్నారని టీపీసీసీ కార్యదర్శి, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి విమర్శించారు. సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీలో సమాధానం చెప్పలేకే బయట రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాలని సూచించారు. సభా సమయాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం సరికాదన్నారు. 22ఏ భూముల అంశంపై బీఆర్ఎస్ చేస్తున్న ఆందోళనలు రాజకీయ డ్రామాలో భాగమని విమర్శించారు. ఈ అంశంపై అసెంబ్లీలోనే చర్చించాలని అన్నారు. అసెంబ్లీకి గతంలో కేసీఆర్ అవసరం లేదని చెప్పిన నేతలు ఇప్పుడు ప్రజా సమస్యలపై ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని అన్నారు. తమను గెలిపించిన ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రాజకీయాల కోసం అసెంబ్లీ సమయాన్ని వృథా చేయవద్దని కోరారు. రాబోయే రోజుల్లో ప్రజలు తగిన నిర్ణయం తీసుకుంటారని యాదగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గంగుల రవి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాగు శ్రీకాంత్ యాదవ్, నాగరాజుపల్లి మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, బస్వరాజ్ రాములు, మొతకాని కనకయ్య, మొతకాని అశోక్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై ప్రజావాణిలో బీఆర్ఎస్ వినతిపత్రం

**-కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7:

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీల అమలుపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రాలు అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రజావాణిలో వినతి పత్రం అందించారు మండల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను పూర్తిస్థాయిలో అమలు



చేయాలని, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మహిళలు, యువత, నిరుద్యోగులు, పేద కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు మండలంలోని గ్రామాల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ఇచ్చిన హామీలను ప్రభుత్వం



దృష్టికి తీసుకెళ్లి అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని హామీలను మాటలకే పరిమితం చేయకుండా కార్యరూపంలో చూపించాలని కోరారు.ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేయడం సరికాదని, ఇకనైనా హామీలను అమలు చేసి ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రావణమాసం చివరి సోమవారం.. పరమేశ్వరుని గుట్టలో ప్రత్యేకంగా అడుగుల భజన





**-డీజే హోరుకు బదులు అడుగుల భజనకు ప్రాధాన్యం ఇవ్వాలి -రాజారాం రెడ్డి**

బొంరాస్‌పేట్ - తెలంగాణ పత్రిక

సెప్టెంబర్ 7 : బొంరాస్ పేట్ మండలంలోని నాగిరెడ్డిపల్లి పరమేశ్వరుని గుట్టలో శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా నిర్వహించిన అడుగుల భజన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చౌదర్పల్లి టీమ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తి గీతాలతో పాటు లయబద్ధంగా అడుగులు వేస్తూ భజన నిర్వహించారు. డీజే హోరుకు భిన్నంగా ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ భజన పలువురిని ఆకట్టుకుంది.ఈ సందర్భంగా రాజారాం రెడ్డి మాట్లాడుతూ అడుగుల భజనలో తనకున్న ప్రావీణ్యంతో భక్తి గీతాలు, సంప్రదాయ అడుగుల ద్వారా యువతను మన పూర్వీకుల ఆచార సంప్రదాయాల వైపు తీసుకురావచ్చన్నారు. నేటి యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లకే పరిమితం కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటి గొప్పతనాన్ని అనుభూతి చెందాలని ఆకాంక్షించారు.అడుగుల భజన కేవలం భజన కార్యక్రమం మాత్రమే కాదని, తరతరాలుగా వస్తున్న మన సంప్రదాయాన్ని కాపాడే ఒక మార్గమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను గ్రామాల్లో మరింత ప్రోత్సహిస్తే యువతలో ఆధ్యాత్మికతతో పాటు మన సంస్కృతిపై అవగాహన, ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ ఏడాది వినాయక చవితి వేడుకల్లో కూడా భారీ డీజే శబ్దాలకు బదులుగా సంప్రదాయ పద్ధతిలో వినాయకుడి ఊరేగింపులు నిర్వహించాలని రాజారాం రెడ్డి సూచించారు. అడుగుల భజన, భజన బృందాలతో పాటు ఎడ్లబండ్లపై వినాయకుడిని ఊరేగిస్తూ పూర్వీకుల ఆచారాలను గుర్తుచేసే విధంగా వేడుకలు నిర్వహిస్తే మరింత శోభాయమానంగా ఉంటుందని అన్నారు. సంప్రదాయాన్ని కాపాడుతూ యువతను భాగస్వామ్యం చేసే వేడుకలే సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంతులు హస్నాబాద్ కొత్త మల్లేశం, రాజారాం రెడ్డి, మేస్త్రి వెంకయ్య, నర్సయ్య, మొగులయ్య, ఈ వెంకయ్యతో పాటు చౌదర్పల్లి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# 420 హామీలు అమలు చేయాల్సిందే.. బీఆర్ఎస్ పోరుబాట

**-బీఆర్ఎస్ నేతలు**

బొంరాస్ పేట్ - తెలంగాణ పత్రిక

సెప్టెంబర్ 7 బొంరాస్‌పేట్ మండలం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ప్రజావాణి కార్యక్రమాన్ని ఆశ్రయించారు. హామీల అమలుకు సంబంధించి ప్రజల నుంచి సేకరించిన 500 అప్లికేషన్ ఫారాలను ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దయానంద్ కు అందజేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాల్సిన బాధ్యత ఉందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. హామీల అమలుతో పేదలు, రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలకు ప్రయోజనం



కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సమస్యలు, అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. 500 అప్లికేషన్ ఫారాలను ప్రజావాణి ద్వారా అందజేయడం ద్వారా హామీల అమలుపై ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు నాయకులు తెలిపారు. హామీల అమలులో జాప్యం చేయకుండా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు తమ వాణిని వినిపిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రవి గౌడ్, మహేందర్ రెడ్డి, నరన్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు మహేందర్, సుదర్శన్ రెడ్డి, అనంత్ గౌడ్, సలీం, సూరి గౌడ్, సలాం, రాము గౌడ్, రవి కుమార్, నర్సింహులు తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకోవాలని వారు కోరారు.

## అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెలుతుండగా ముందస్తుగా బిజెపి నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 7

బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా చిన్నశంకరంపేట మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులను శంకరంపేట పోలీసులు సోమవారం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో 'చలో అసెంబ్లీ' కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా




బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వెలువడ్డాయి. వారు మాట్లాడుతూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ముందుగా అరెస్టు చేయడం బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సరి అయింది కాదని తెలిపారు. ముందస్తుగా అదుపులోకి తీసుకున్న వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు పోగుల రాజు, జిల్లా అధికార ప్రతినిధి మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు నరేందర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల స్వామి, పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జగ్గారి బాబు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు తాళ్ల శివశంకర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సంద్రు మధు, బీజేపీ మండల నాయకుడు బానోత్ సర్దార్, బీజేవైఎం నాయకులు రాంప్రసాద్, బిక్య నాయక్ ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం

బొంరాస్‌పేట్ - తెలంగాణ పత్రిక

బొంరాస్ పేట్ మండలం మహంతిపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు బందప్ప ఈరోజు ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న రవి బందప్ప కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ పరిస్థితిని తెలుసుకుని తన వంతు సహాయంగా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం బందప్ప పిల్లలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. తండ్రి లేని లోటును అధిగమించి కష్టపడి చదువుకోవాలని, భవిష్యత్తులో మంచి ఉద్యోగం సాధించి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత



అని పేర్కొంటూ, మృతుడి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## ఎస్ జి ఎఫ్ గేమ్స్ ప్రారంభించినా మండల విద్యాధికారి



కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీ ప్రాంగణంలో ఈరోజు స్కూల్ గేమ్ ఫెడరేషన్ గేమ్స్ను మండల విద్యాశాఖ అధికారి ప్రారంభించినారు మండల విద్యాశాఖ అధికారి వి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ పాఠశాలలలో చదువుతోపాటు క్రీడలలో ఎక్కువ నైపుణ్యం కలిగినట్లయితే మనం ఆరోగ్యంగానూ మరియు పై తరగతి చదవటానికి గేమ్ సర్టిఫికెట్ ఉన్న వారందరికీ రిజర్వేషన్లు ఐదు మార్కులు కలపడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరూ గేమ్స్ ఆడేటప్పుడు మండలంలో ఉన్న పీడీలు పీఈటీలు చెప్పిన సలహాలు సూచనల మేరకు ఆడి గెలుపొందాలని కోరుకుంటున్నాను అలాగే జిల్లా లెవల్ లో జరిగే స్కూల్ గేమ్ లో మన మండలను మొదటి స్థానంలో నిలబెట్టాలని దానికి మీ ప్రయత్నం చాలా బాగా ఉండాలని ఫిజికల్ డైరెక్టర్ టీచర్లకు చెప్పడం జరిగింది. మహాత్మా నగర్ సర్పంచ్ పొన్నాల సంపత్ గారు మాట్లాడుతూ మీరు ఏం చేస్తారో నాకేం తెలియదు కానీ మన మండలంను జిల్లాలో మొదటి స్థానంలో ఉండాలి అని కోరారు మండలంలోని అన్ని ఉన్నత పాఠశా శాలలు కేజీబీవీలు ఎం జె పి మైనారిటీ పాఠశాల పిల్లలు మరియు ఫిజికల్ డైరెక్టర్లు వివిధ పాఠశాల నుండి ఉపాధ్యాయులు హాజరైనారు ముఖ్యంగా ఈ పాఠశాల ఎల్ఎండి కాలనీ ఫిజికల్ డైరెక్టర్ ఎల్ బన్సలాల్ గారు జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీగా ఈ పాఠశాల నుండి ఎంపిక కావడం జరిగింది అందువలన మండలంలోని అందరూ ఫిజికల్ డైరెక్టర్లు మరియు గ్రామ సర్పంచి పొన్నాల సంపత్ గారు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గారు ఫిజికల్ డైరెక్టర్ బాన్సిలాల్ గారిని సన్మానించుకోవడం జరిగింది.

## డబుల్ బెడ్రూమ్ లబ్దిదారులకు అధికారులు ఎంక్వైరీ చేసి న్యాయం చేయాలి

జగిత్యాల, సెప్టెంబర్ 7 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో బడుగు బలహీన వర్గాలు ఉన్నటువంటి సొంత ఇంటిని నూకపెల్లి డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత లబ్దిదారులు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ డిపార్ట్మెంట్ ఎంక్వైరీ చేసి 03/10/2023 రోజున అర్హులైన లబ్దిదారులకు ఇండ్ల కేటాయింపు చేస్తూ ప్రోసీడింగ్ లు కూడ అందచేయగా వారందరూ డబుల్ బెడ్రూం ఇండ్లలో పూర్తి స్థాయి మౌళిక వసతులు లేకున్న నివాసం ఉండటం జరుగుతుంది. దాదాపు 2 సంవత్సరాల నుండి అదే ఇంటిలో నివాసము ఉంటున్న వారికి గత 4 రోజులు క్రితం కొంత మంది అధికారులు వచ్చి దాదాపు 62 మంది లబ్దిదారులకు సంబందించిన ఇండ్లు రద్దు అయ్యాయని పై నుండి రద్దు చేస్థారని మీరు ఇంటిని ఖాళీ చేయాలని చెప్పడంతో లబ్ధిదారులు విపరీతమైన భయానికి గురయై మానసికంగా ఎంతో ఆందోళనకు గురి అవుతున్నారు. ఇప్పుడు రద్దు చేయబోతున్న లబ్దిదారులు అందరూ కూడ 100 శాతం అర్హులని వీరి ఇండ్లను రద్దు చేయకుండ ఎదైనా సమస్య ఉంటే ఎంక్వైరీ చేసి వీరికి న్యాయం చేయాలనీ మాజీ కౌన్సిలర్ అనుమండ్ల జయశ్రీ అధికారులను కోరారు.

## మహేష్‌కుమార్ గౌడ్‌కు అభినందనలు

**-టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడిగా రెండు సంవత్సరాల పదవీకా లాన్ని విజయవం తంగా పూర్తి చేసుకున్న ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కు మార్ గౌడ్‌కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హృదయపూర్వక శుభాకా ంక్షలు తెలిపారు. ఈ సందర్భ ంగా మహేష్‌కుమార్ గౌడ్‌ను తన ఆత్మీయ సోదరుడిగా పేర్కొంటూ అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. రానున్న రోజుల్లోనూ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం మహేష్‌కుమార్ గౌడ్‌కు లభించాలని ఆకాంక్షించారు. ఉప ముఖ్యమంత్రి పదవి రావాలి మహేష్‌కుమార్ గౌడ్‌కు భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవి దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆయనకు తప్పకుండా ఆ పదవి లభిస్తుందనే విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే అరెస్టులా??

-బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ జిల్లా అధికార ప్రతినిధి గడ్డమీద ప్రసాద్ రెడ్డి




గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల బిజెపి అధ్యక్షులు కోడె రమేశ్ జిల్లా అధికార ప్రతినిధి గడ్డమీది ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఫీజు బకాయి చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుపై యువ మోర్చా చేపట్టిన శాంతియుత ధర్నాకు అనుమతి నిరాకరించడంతో రాష్ట్ర బిజెపి పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో వెళ్లకుండా ఉండడానికి బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని ప్రజల గొంతుకను అరెస్టులతో అణిచివేయలేరని. , హామీలు అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం ఆగదని ప్రజల కోసం ప్రశ్నిస్తాం... ప్రజల కోసం పోరాడుతామని బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ జిల్లా అధికార ప్రతినిధి గడ్డమీది ప్రసాద్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## సత్వరమే ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

-పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 07 సెప్టెంబర్

సత్వరమే ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ కలెక్టరేట్ సమావేశమందిరంలో ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు. అందులో భూభారతి 22, ఇందిరమ్మ ఇల్లు 09, పెన్షన్లు 05, ఇతర 25 మొత్తం 61 స్వీకరించారు. అనంతరం సీఎం ప్రజావాణి, జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. అధికారులందరూ సమయ పాలన పాటించాలన్నారు.

## ఒక్క 112 కాల్ తప్పిన పెను విషాదం

-బిడ్డతో వెళ్లిన మహిళను సకాలంలో గుర్తించి కాపాడిన దోమకొండ పోలీసులు

కామారెడ్డి ,సెప్టెంబర్ 7 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన ఓ మహిళతన బిడ్డను తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోయి ఆత్మహత్యకు పాల్పడే ప్రమాదం ఉందని అందిన సమాచారం కుటుంబ సభ్యుల్లో ఆందోళన కలిగించింది. వెంటనే డయల్--112కు సమాచారం అందించారు. క్షణం ఆలస్యం చేయకుండా స్పందించిన దోమకొండ పోలీసులు తల్లీబిడ్డ ప్రాణాలను కాపాడి, ఓ విషాదాన్ని తప్పించారు. దోమకొండ గ్రామ పంచాయతీ సమీపంలో భార్యాభర్తల మధ్య గొడవ అనంతరం ఓ మహిళ తన బిడ్డను తీసుకుని వెళ్లిపోయినట్లు డయల్--112కు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే పెట్రో కార్ సిబ్బంది కానిస్టేబుల్ సాయిబాబా, హోంగార్డ్ రాజు రంగంలోకి దిగారు. మహిళ కోసం గాలింపు చేపట్టిన సిబ్బంది గుండ్ల చెరువు కట్ట సమీపంలోని దారిలో ఆమెను బిడ్డతో కలిసి గుర్తించారు. ఆమెతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకుని, సముదాయించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం మహిళను, చిన్నారిని సురక్షితంగా భర్త, అత్తకు అప్పగించారు. సకాలంలో స్పందించి సమయస్ఫూర్తితో తల్లీబిడ్డను కాపాడిన పెట్రోల్ కార్ సిబ్బంది సాయిబాబా, రాజును పోలీసు అధికారులు అభినందించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదు. ఎంతటి క్లిష్ట పరిస్థితి ఎదురైనా ధైర్యంగా ఉండాలి. ఆపదలో ఉన్నవారు వెంటనే డయల్--112కు సమాచారం అందించాలి. ప్రజల ప్రాణరక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారుఅని తెలిపారు. **ఒక్క ఫోన్ కాల్.. రెండు ప్రాణాలకు రక్షణ.**

ఆపదలో వెంటనే డయల్--112కు కాల్ చేయండి పోలీసులు సూచిస్తున్నారు చాకచక్యంగా మహిళ ప్రాణాలు కాపాడినందుకు దోమకొండ పోలీసులను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

# కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి పై ఆరోపణలు సరికావు

-కల్వకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి

-కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుస్తకాల రాహుల్.

తెలంగాణ పత్రిక



కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు గత నాలుగు రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మున్సిపల్ మాజీ చైర్మన్ యద్మ సత్యం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తూ మీడియా సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని, ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మతిభ్రమించిందని కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెక్కర బాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్ విమర్శించారు, గత పది సంవత్సరాల నుండి కల్వకుర్తి నియోజకవర్గంలో ఏ ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించలేదని కసిరెడ్డి నారాయణరెడ్డి అనడం జరిగిందని ఆ మాటల్లో వాస్తవం ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్ మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 240 డబుల్ బెడ్రూం నిర్మించి అసంపూర్తిగా పెట్టి గత రెండు, మూడు ఎన్నికల్లో అమాయక ప్రజలను డబల్ బెడ్ రూమ్ లపై పై ఆశ చూపించి అప్పటి ఎన్నికల్లో గెలవడం జరిగిందని,240 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అసంపూర్తిగా ఉన్నాయి, అసంపూర్తిగా పెట్టుకొని మీ ప్రభుత్వంలో డ్రాలు తీసి ఓట్ల కోసం నిరుపేదలకు మోసం చేసింది మీరు కాదా... డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీస సౌకర్యాలు లేక అసంపూర్తిగా ఉన్నప్పుడు మీరు ఓట్ల కోసం డబల్ బెడ్ రూమ్ ఇల్లు చూయించి ఓట్లను దండుకున్నది వాస్తవం కాదా.. 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో 240 ఇండ్లకు అసంపూర్తిగా ఉన్న ఇండ్లలో డ్రైనేజీ వ్యవస్థ మరియు విద్యుత్ సరఫరా వంటి పనులు చేయించి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని పుస్తకాల రాహుల్ గుర్తు చేశారు. కల్వకుర్తి నియోజకవర్గం లో పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ అని ఆలోచనలు కాంగ్రెస్ పార్టీలో లేవని అందరం కలిసికట్టున పనిచేస్తున్నామని అన్నారు ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఎన్నికల ముందు వేరే పార్టీల నుండి కలవడం జరిగిందని ఎమ్మెల్యే, ఎంపీ,మున్సిపాలిటీ ఎన్నికల్లో అందరం కలిసి పనిచేసే కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశారని, మన ప్రాంతవాసేన ఎనుముల రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ఉద్దేశంతో అందరూ శాయశక్తుల కృషి చేశామని అన్నారు, మీలాగా అధికారం వచ్చిన తర్వాత పార్టీలో కలిసే సంస్కృతి మాకు లేదని పుస్తకాల రాహుల్ విమర్శించారు... కసిరెడ్డి నారాయణరెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రేష్మ నజ్మీన్ అన్నారు, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ సత్యం మీరు దాదాపుగా అన్ని పార్టీలు మారి పార్టీలు మారని వ్యక్తుల వ్యవహరించడం సిగ్గుచేటు అని డిసిసి కార్యదర్శి లింగారెడ్డి అన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, డిసిసి నాయకులు మొహమ్మద్ నిజామోద్దీన్, మహిళా నాయకురాలు రేష్మ నాజ్మీన్, ఎల్లికట్ట మాజీ సర్పంచ్ లు లింగమయ్య,రాకేష్ శర్మ, దామోదర్ గౌడ్,ఉప సర్పంచ్ నంబు ఇస్తారి, నాయకులు కుర్మిద్ద భాస్కర్,వర్కాల భాస్కర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, జైపాల్ రెడ్డి, సంతోష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మామిళ్ళపల్లి వంశీ, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, మేకల కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జీవో 97 రద్దు చేయాలని పాలిటెక్నిక్ ఉద్యోగుల ఆందోళన

-కోలాటాలతో వినూత్న నిరసన

నంగునూరు, సెప్టెంబర్ 7(తెలంగాణ పత్రిక):







జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పాలిటెక్నిక్ ఉద్యోగులు కోలాటాలతో నిరసన తెలిపారు. రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు సోమవారం సిద్దిపేట జిల్లా రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 22వ రోజు భోజన విరామ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు కోలాటాలు ఆడుతూ తమ నిరసనను వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. తెలంగాణ పాలిటెక్నిక్ ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కమిటీ సహ అధ్యక్షుడు బూరం అభినవ్ మాట్లాడుతూ ప్రభుత్వం జీవో 97ను రద్దు చేసే వరకు శాంతియుతంగా భోజన విరామ నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల నాణ్యమైన పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ విద్యకు నష్టం కలిగే ప్రమాదం ఉందని అన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆర్థిక భారంతో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాలు సన్నగిల్లే ప్రమాదం ఉందని చెప్పారు. ప్రభుత్వం రోజుకో రకమైన ప్రకటన చేయడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, తల్లిదండ్రుల్లో భయాందోళనలు నెలకొంటున్నాయని తెలిపారు. జీవో 97ను వెంటనే రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యను యథాతథంగా కొనసాగించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షహేబాజ్, పాతూరి శ్రీనివాసరెడ్డి, రాజు, రామకృష్ణ, రాజమౌళి, విజయ్‌కుమార్, కవిత, జ్యోతి, వైదేహి, రాజేష్, కమల్ అహ్మద్, సంతోష్, నవీన్, మంజుల, వాణి, భాగ్యలక్ష్మి, బాలమణి, అనిత, లావణ్య, రవి, లింగం, శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఖానాపూర్ విద్యార్థులకు కేపెస్ఆర్ కిట్ల పంపిణీ

-మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు అందజేత

-విద్యార్థులకు అవసరమయ్యే సామాగ్రితో కూడిన కిట్లను అందించిన కుటుంబ సభ్యులు

నంగునూరు, సెప్టెంబర్ 7(తెలంగాణ పత్రిక):



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ మాజీ సర్పంచ్ కేశిరెడ్డి శ్రీనివాస రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 38 మంది విద్యార్థులకు విద్యా సామగ్రితో కూడిన కిట్లను(సంచులను) పంపిణీ సోమవారం చేశారు. శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య సువర్ణ, కుమార్తెలు ఉదయశ్రీ, సునీత, అల్లుళ్లు సంతోష్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కుమారుడు అంజిరెడ్డి, కోడలు వైశాలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థులకు పాఠశాల సంచి, పలక, పుస్తకాలు, కలాలు, రేఖాగణిత పెట్టెతో పాటు అవసరమైన ఇతర విద్యా సామగ్రిని అందజేశారు.

**విద్యార్థుల భవిష్యత్తుకు అండగా..**

చదువుపై ఆసక్తి పెంచేందుకు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల చదువుకు తోడ్పడేలా విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. శ్రీనివాస రెడ్డి జ్ఞాపకాలను సేవా కార్యక్రమాల ద్వారా కొనసాగించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే కార్యక్రమాన్ని చేపట్టిన కుటుంబ సభ్యులను అభినందించారు.

## తాతా మధు అనుచిత వ్యాఖ్యలను ఖండించిన దమ్మపేట మండల కాంగ్రెస్

తెలంగాణ పత్రిక/దమ్మపేట (సెప్టెంబర్ 07)



తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు, రాజకీయ సంస్కృతికి విరుద్ధంగా ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్మపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కక్కిరాల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రెస్‌మీట్ లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాల్సిన ప్రజా ప్రతినిధులు వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలకు పాల్పడటం సరికాదన్నారు. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ పరస్పర గౌరవం, హుందాతనం, ప్రజాస్వామ్య సంప్రదాయాలను ప్రతి నాయకుడు పాటించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వంపై విమర్శలు చేయాలనుకుంటే విధానాలపై మాట్లాడాలని, వ్యక్తిగతంగా అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం తగదని కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు, పగడాల రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, చిన్నశెట్టి గోపి, పానుగంటి లక్ష్మణ్ గౌడ్ తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి ముందడుగు

**-ప్రతిపాదిత స్థలాలను పరిశీలించిన ఏఏఐ మల్టీ డిసిప్లినరీ సాంకేతిక బృందం.**
**-రన్‌వే, విమానాల అప్రోచ్ ఫన్నెల్, నైట్ ల్యాండింగ్‌పై సాంకేతిక అధ్యయనం.**
**-రైల్వే లైన్ వల్ల కలిగే సాంకేతిక అంశాలపై ప్రత్యేక పరిశీలన.**
**-సాంకేతిక సాధ్యాసాధ్యాల నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు.**





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబరు 7 : జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి కీలకమైన ముందడుగు పడింది. విమానాశ్రయ ఏర్పాటుకు గుర్తించిన ప్రతిపాదిత స్థలాల సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏ ఏ ఐ) మల్టీ డిసిప్లినరీ సాంకేతిక బృందం రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం జిల్లాకు చేరుకుని మొదటి రోజు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. ఏఏఐ సభ్యులు భరత్ రెడ్డి, ఎండీ ఏవియేషన్ నేతృత్వంలోని సాంకేతిక బృందం ప్రతిపాదిత విమానాశ్రయ స్థలాలను పరిశీలిస్తూ భూమి లభ్యత, స్థల విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, రన్‌వే ఏర్పాటుకు అనుకూలత, విమానాల రాకపోకలకు అవసరమైన అప్రోచ్ ఫన్నెల్, నైట్ ల్యాండింగ్, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను అధ్యయనం చేసింది. జిల్లాలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ స్థలాలుగా సుజాతానగర్ మండలంలోని సీతంపేట, సుజాతా నగర్, దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం, ములకలపల్లి మండలంలోని చాపరాలపల్లి, దమ్మపేట మండలంలోని పాల్వంచ/దమ్మపేట, చుంచుపల్లి మండలంలోని పెనగడప ప్రాంతాలను గుర్తించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా షెడ్యూల్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో స్థల పరిశీలన, సర్వే సాంకేతిక అంశాల పరిశీలన కొనసాగుతోంది. ఈ సందర్భంగా సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో ఏఏఐ సాంకేతిక బృందం సమావేశమై ప్రతిపాదిత విమానాశ్రయ ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయడం, ఎటీఆర్ -72 తరహా విమానాలతో పాటు పెద్ద ఎయిర్‌బస్ ఎ320/ఎ321 విమానాల రాకపోకలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చ జరిగింది. పెద్ద విమానాల రాకపోకలకు అనుగుణంగా సుమారు 2,500 నుంచి 2,700 మీటర్ల రన్‌వే అవసరమయ్యే అవకాశాలను సాంకేతిక బృందం పరిశీలించింది. రన్‌వే ఏర్పాటుకు అవసరమైన భూమి, భవిష్యత్ విస్తరణకు అవకాశాలు, నైట్ ల్యాండింగ్‌కు అవసరమైన సదుపాయాలు, భద్రతా పరికరాలు తదితర అంశాలపై కూడా అధ్యయనం చేస్తున్నారు. ప్రతిపాదిత ప్రాంతానికి సమీపంలో ఉన్న విద్యుదీకరించిన బొగ్గు రవాణా రైల్వే లైన్ కూడా సాంకేతిక బృందం పరిశీలనలో ప్రధాన అంశంగా నిలిచింది. రైల్వే మార్గం విమానాల అప్రోచ్ ఫన్నెల్ పరిధిలోకి వచ్చే అవకాశాల నేపథ్యంలో దాని వల్ల ఏర్పడే సాంకేతిక ప్రభావాలను పరిశీలిస్తున్నారు. అవసరమైతే 'షీల్డింగ్' ప్రక్రియ ద్వారా సాంకేతిక అవరోధాన్ని అధిగమించే అవకాశాలను కూడా పరిశీలించడంతో పాటు, రైల్వే శాఖ నుంచి అవసరమైన ఎన్‌ఓసీ పొందే అంశంపై చర్యలు చేపట్టనున్నారు. పరిశీలనలో భాగంగా సంబంధిత అధికారులు సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం, రెవెన్యూ మ్యాపులు, భౌగోళిక కోఆర్డినేట్లు, స్థల హద్దులు, అప్రోచ్ రోడ్లు, రెవెన్యూ మరియు సాంకేతిక రికార్డులను సిద్ధంగా ఉంచి ఏఏఐ బృందానికి అందుబాటులో ఉంచారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న వివరాలను పరిశీలిస్తూ, రికార్డులతో సరిపోల్చి బృందం సాంకేతిక అధ్యయనం నిర్వహిస్తోంది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి ఎంతో దోహద పడుతుందని తెలిపారు. పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి ఏఏఐ సాంకేతిక బృందం నిర్వహిస్తున్న పరిశీలనకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. అవసరమైన రెవెన్యూ, సర్వే, సాంకేతిక సమాచారాన్ని సిద్ధంగా ఉంచి, బృందం క్షేత్రస్థాయి పరిశీలన సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు మొదటి రోజు ప్రతిపాదిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించగా, రెండో రోజు కూడా షెడ్యూల్ ప్రకారం మిగిలిన ప్రాంతాలు, సాంకేతిక అంశాలను బృందం పరిశీలించనుంది. మొత్తం పరిశీలన అనంతరం టెక్నికల్ ఫీజిబిలిటీ స్టడీ నిర్వహించి, విమానాశ్రయ ఏర్పాటుకు సంబంధించిన సాంకేతిక సాధ్యాసాధ్యాలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఈ పర్యటనలో సంబంధిత రెవెన్యూ, సర్వే, ఇంజినీరింగ్, ఇతర శాఖల అధికారులు, ఏఏఐ సాంకేతిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళా నేతలపై పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ధర్నా





**-సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో దహనం..**
**-మాజీ మంత్రి ఎర్రబెల్లి అరెస్ట్**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని వరంగల్--ఖమ్మం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన చేపట్టారు. మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జాతీయ రహదారిపై బైఠాయించి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహిళా నాయకులు అని కూడా చూడకుండా పోలీసులతో దౌర్జన్యం చేయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. అనంతరం నిరసనలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు వారిని అడ్డుకుని దిష్టిబొమ్మను స్వాధీనం చేసుకుని అక్కడి నుంచి తీసుకెళ్లారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటోలను దహనం చేసి నిరసన తెలిపారు. దీంతో జాతీయ రహదారిపై కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వరంగల్--ఖమ్మం జాతీయ రహదారిపై సుమారు రెండు గంటల పాటు బీఆర్ఎస్ నిరసన కొనసాగింది. దీంతో వాహనాల



రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ఆందోళనకారులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. బీఆర్ఎస్ ధర్నా, సీఎం ఫొటో దహనం, నాయకుల అరెస్టులతో తొర్రూరు పట్టణ కేంద్రంలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.


# స్పీకర్ ను దూషించిన తాత మధు, కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం

ఇల్లంతకుంట సెప్టెంబర్ 7 తెలంగాణ పత్రిక

దళిత వర్గానికి చెందిన శాసనసభ స్పీకర్ ను అసభ్య పదజాలంతో దూషించిన ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే కేటీఆర్ ల దిష్టిబొమ్మలను ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు.సోమవారం మండల కేంద్రంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచిన ఎమ్మెల్సీ తాత మధును వెంటనే శాసనమండలి నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.





ఇలాంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, ముస్కానిపేట సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎం.రాజు, వల్లంపట్ల సర్పంచ్ నేరెళ్ల విజయ్, రేపాక సర్పంచ్ కాత మల్లేశం, బోటిమీదపల్లి సర్పంచ్ సుమను-శివాని, వార్డు సభ్యుడు రేగుల కార్తిక్, ఫ్యాస్ డైరెక్టర్లు ఒగ్గు రమేష్, ఎలుక అనిల్, యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అనంతగిరి విజయకుమార్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మాజీ డైరెక్టర్లు మచ్చ రాజేశం, వీరేశం, సీనియర్ నాయకులు అంతగిరి బాలపోచయ్య, బాలరెడ్డి, హనుమంత రెడ్డి, బడుగు లింగం, న్యాత బాబు, శ్రీనివాస్, జమాల్, నరేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు తుమ్మ బాలు, దాసరి శివ, ఒగ్గు మధు, యాస నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ వైఫల్యాలపైప్రజావాణిలో ఫిర్యాదు



కామారెడ్డి, సెప్టెంబర్ 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్య పాలనకు నిరసనగాఅధికార దాహంతో ఎన్నికలలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గండ్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో దోమకొండ మండల కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో గార్లకు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సర్పంచులు వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలకు దళితులంటే చిన్నచూపు ఎందుకు??

**-కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు కూడేల్లి ప్రవీణ్ కుమార్**




గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడలి ప్రవీణ్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ స్పీకర్‌ను అవమానించేలా తాతా మధు వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం బీఆర్ఎస్ నేతలకు దళితులంటే చిన్నచూపు ఉందని ప్రవీణ్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. దళితుడైన అసెంబ్లీ స్పీకర్‌ను అవమానించే విధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని అన్నారు. తాతా మధు వ్యాఖ్యలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు దళితుడైన వ్యక్తిని "స్పీకర్ సర్" అని సంబోధించాల్సి వస్తుందనే భావనతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని కూడేల్లి ప్రవీణ్ కుమార్ విమర్శించారు. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బాధ్యత వహించి, ప్రజలకు స్పీకర్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, దళితుల గౌరవం రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# స్పీకర్ ను దూషించిన తాత మధు, కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం



ఇల్లంతకుంట సెప్టెంబర్ 7 తెలంగాణ పత్రిక

దళిత వర్గానికి చెందిన శాసనసభ స్పీకర్ ను అసభ్య పదజాలంతో దూషించిన ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే కేటీఆర్ ల దిష్టిబొమ్మలను ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు.సోమవారం మండల కేంద్రంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచిన ఎమ్మెల్సీ తాత మధును వెంటనే శాసనమండలి నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, ముస్కానిపేట సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎం.రాజు, వల్లంపట్ల సర్పంచ్ నేరెళ్ల విజయ్, రేపాక సర్పంచ్ కాత మల్లేశం, బోటిమీదపల్లి సర్పంచ్ సుమను-శివాని, వార్డు సభ్యుడు రేగుల కార్తిక్, ఫ్యాస్ డైరెక్టర్లు ఒగ్గు రమేష్, ఎలుక అనిల్, యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అనంతగిరి విజయకుమార్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మాజీ డైరెక్టర్లు మచ్చ రాజేశం, వీరేశం, సీనియర్ నాయకులు అంతగిరి బాలపోచయ్య, బాలరెడ్డి, హనుమంత రెడ్డి, బడుగు లింగం, న్యాత బాబు, శ్రీనివాస్, జమాల్, నరేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు తుమ్మ బాలు, దాసరి శివ, ఒగ్గు మధు, యాస నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రామాజీపేట శ్రీరామ క్షేత్రంలో లక్ష తులసి అర్చన

ఇల్లంతకుంట సెప్టెంబర్ 7 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలంలోని రామాజీపేట గ్రామంలోని శ్రీరామ క్షేత్రంలో పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి లక్ష తులసి అర్చన సేవను ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన నిర్వాహకులు, పూజారి సీతారామశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

-అధికారులకు అదనపు కలెక్టర్ విక్టర్ ఆదేశం



కామారెడ్డి, సెప్టెంబర్ 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి): కామారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ ప్రజల నుంచి 58 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరిష్కరించగల సమస్యలను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. ఇతర శాఖల సమన్వయం అవసరమైన అంశాలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని నిర్ణీత సమయంలో చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజావాణిని ఆశ్రయిస్తున్నందున, వారి దరఖాస్తులపై అధికారులు బాధ్యతాయుతంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ విక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, సీఈఓ చందర్, ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ, డీఆర్వో పాండు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ ఆవరణలో సైబర్ మోసాలపై పోలీసుల అవగాహన



కామారెడ్డి, సెప్టెంబర్ 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి బస్టాండ్ ఆవరణలో సోమవారం దొంగతనాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, మైనర్ల వాహనాల నడపడం, రోడ్డు ప్రమాదాల నివారణపై సోమవారం పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు బస్టాండ్‌లో, ముఖ్యంగా బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాలు, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, మైనర్లు వాహనాలు నడపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని వివరించారు. తాజా వార్తలు చదవండి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని, గుర్తుతెలియని వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు చెప్పవద్దని పోలీసులు సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112కు ఫోన్ చేయాలని, మహిళల రక్షణకు షీ టీమ్ అందుబాటులో ఉంటుందని, షీ టీమ్ నంబర్ 8712686094కు సంప్రదించాలని సూచించారు. మానవ అక్రమ రవాణాపై మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం పోలీసు సిబ్బంది రాజేందర్ ప్రయాణికులకు అవగాహన కల్పించారు. పోలీసు కళాబృందం ఇన్‌చార్జీలు హెడ్ కానిస్టేబుళ్లు రామంచ తిరుపతి, యు. శేషారావు, కానిస్టేబుళ్లు ప్రభాకర్, సాయిలు మాటలు, పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కామారెడ్డి షీ టీమ్ కానిస్టేబుల్ భూమేష్‌తో పాటు వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వన మహోత్సవ లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వద్దు

-శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి,

కామారెడ్డి ,సెప్టెంబర్ 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డిజిల్లాలో వన మహోత్సవ కార్యక్రమం కింద శాఖల వారీగా నిర్దేశించిన మొక్కల నాటే లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో వన మహోత్సవం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా ఇప్పటివరకు చేపట్టిన మొక్కల నాటకం, శాఖల వారీగా సాధించిన పురోగతి, ఇంకా పూర్తి చేయాల్సిన లక్ష్యాల వివరాలను అదనపు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మొక్కల నాటకంతో పాటు వాటి సంరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత



ఇవ్వాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, నాటిన మొక్కలను సంరక్షించి వాటిని పెంచే బాధ్యతతో నిర్వహించాలని అధికారులకు సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి సమీక్షించారు. మండలాల వారీగా నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితిని, లబ్ధిదారుల వారీగా ఎదురవుతున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోలను ఆదేశించారు.



నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, జెడ్పీ సీఈవో చందర్, పీడీ దామోదర్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ రవితేజతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను నెరవేర్చాలి

-ప్రజావాణిలో బీఆర్ఎస్ నాయకుల వినతి

నంగునూరు, సెప్టెంబర్ 7(తెలంగాణ పత్రిక): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించారు. బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేయవద్దని నాయకులు కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం విస్మరించకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. హామీల అమలుపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం ప్రజల తరఫున పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణమే అమలు



చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. హామీల సాధన కోసం గ్రామస్థాయి నుంచి ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాగుల సారయ్య, ఎడ్ల సోమిరెడ్డి, కోల రమేశ్ గౌడ్, సనాదుల బాల పోచయ్య, చౌడుచర్ల జయపాల్‌రెడ్డి, పూల మహేందర్ గౌడ్, రేకులపల్లి సంతోష్‌రెడ్డి, బద్దిపడగ కిష్టారెడ్డి, చింతల రాంరెడ్డి, బెదురు తిరుపతి, తిప్పని నాగేంద్రం, బొల్లు తిరుపతి, కోల శ్రీధర్ గౌడ్, చింతల కిష్టయ్య, రచ్చ సిద్ధు, మ్యాక కనకయ్య, దేవులపల్లి కనకయ్య, అనగోని పరశురాములు గౌడ్, పులగూర్ల కనకారెడ్డి, ఎడ్ల నరసింహారెడ్డి, నరేందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావాణిలో 41 దరఖాస్తులు**

మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 41 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. వీటిలో 25 దరఖాస్తులు జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించి ఒక దరఖాస్తు వచ్చింది. గ్రామీణ మంచినీటి సరఫరాకు సంబంధించి ఒక దరఖాస్తు అందింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారికి సంబంధించిన రెండు దరఖాస్తులు వచ్చాయి. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి మూడు దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి తొమ్మిది దరఖాస్తులు అందినట్లు అధికారులు వివరించారు.

# దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు శోచనీయం

-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్

కామారెడ్డి , సెప్టెంబర్ 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి): దళిత స్పీకర్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు శోచనీయమని కామారెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా ఉన్న ఈ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు, శాసన వ్యవస్థ గౌరవానికి విరుద్ధమన్నారు శాసనసభ స్పీకర్ పదవి అత్యంత గౌరవప్రదమైనదని, ఆ పదవిలో ఉన్న వ్యక్తిపై కులపరమైన లేదా అవమానకర వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సరికాదని అన్నారు. బాధ్యతాయు



తమైన పదవిలో ఉన్న ఎమ్మెల్సీ తాత మధు తన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి, శాసన మండలి నిబంధనల ప్రకారం తాత మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలకు స్థానం ఉన్నప్పటికీ, వ్యక్తిగత అవమానాలు, కుల వివక్షకు తావులేదన్నారు. ఇటువంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ సహించదన్నారు ఇకనైనా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు తక్షణమే దళిత స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వెయ్యి రోజుల పాలన.. హామీలు ఎక్కడ?

-కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ధ్వజం..న్యూ హాఫీజ్‌పేటలో భారీ ధర్నా

-బకాయి కార్డుల పంపిణీ.. హామీల అమలు, పెండింగ్ బకాయిల చెల్లింపునకు డిమాండ్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబరు 07, తెలంగాణ పత్రిక, కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో న్యూ హాఫీజ్‌పేటలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కొండాపూర్ డివిజన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు 'బకాయి కార్డులు' పంపిణీ చేసి ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనలతో అలావుద్దీన్ పటేల్, సంతోష్, మమత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.



కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్లు రంగారావు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి తదితరులు హాజరయ్యారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ ఇతర ముఖ్య నాయకులతో కలిసి నిరసనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు,



కార్యకర్తలు, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించిన బీఆర్ఎస్ నాయకులు.. ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు..

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# నేడు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం!

-లెక్చరర్ఉమాశేషా రావు వైద్య

కామారెడ్డి, ఆగస్ట్ 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అక్షర జ్ఞానమే సర్వ సమస్యల పరిష్కారానికి మార్గంనేడు అంతర్జాతీయ అక్షరా స్యత దినోత్సవం, అక్షర జ్ఞాన మే సమస్యల పరిష్కరనికి ఆధారం. అక్షరాస్యతే ప్రగతికి ఆధారం. 150 ఏళ్ల క్రితం దే శంలో అణ గారిన వర్గాల వా రికి చదువు కోవడానికి అవ కాశంఉండేది. కాదు. పూలేదం పతులు, అంబేద్కర్ వంటి మహనీయులు చేసిన కృషి ఫలితం గా బడుగు బలహీన వర్గాల వారికి చదువు కోవడా నికి అవకాశం ఏర్పడింది. భారతదేశానికి స్వాతం త్ర్యం లభించే నాటికి కేవలం 15 శాతం మంది అక్షరాస్యులున్నారు.ఆంధ్రప్రదే శ్ లో అక్షరా స్యత సాధనకు గాడిచర్ల హరి సర్వో త్త మరావు వంటివారు గ్రంథాలయోద్య మంలో భాగం గా వయోజన విద్యను ప్రోత్సహించారు. సాహితీ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం 1887 ప్రాంతంలో తన శిష్యుల ద్వారా రాజ మండ్రిలో రాత్రి పాఠశాలలు నిర్వహించి వారికి ఒక్కొక్కరికి నెలకు 8 రూపాయలు పారితో షికం ఇచ్చారు. ఆయన శిష్యు డు చిలకమర్తి లక్ష్మీనరసింహం 1902లో రాత్రి పాఠశాలలు నిర్వహించారు. వీరి కృషి వల్ల తెలుగు నాట అక్షరా స్యత శాతం కొంత మేరకు జరిగింది. అక్షరాస్యత దినోత్సవాన్ని న వంబర్ 17 ,1965 సంవత్సరం లో యునె స్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహా సభ అనం తరం ప్రకటించగా 1966 నుండి జరుపు కుంటున్నాము. ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబ డి ఉండడా నికి నిరక్షరాస్యత ముఖ్యకార ణం. దీని ముఖ్య ఉద్దేశం అక్ష రాస్యతను వ్యక్తు లు మరియు సంఘాలకు అందించడం. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించ బడినది. ఈ రోజు ప్రపంచ వ్యాప్తం గా జరుపుకుంటా రు.775 మిలియన్ పెద్దలలో కొందరికి కనీస అక్షరా స్యత నైపుణ్యం లేదు, ప్రతి ఐదు మంది పెద్దల లో




ఒకరికి మ రియు ప్రతి ముగ్గురు మహి ళలలో ఇద్దరికి ఈ రోజుకు కూడా అక్షరజ్ఞానం లేదు. 2011-2012 వేడుకల్లో థీమ్ "అక్షరాస్యత మరియు శాంతి" ఉంది .యునెస్కో 1990 సంవత్సరాన్ని అక్షరా స్యతా సంవత్సరంగా ప్రకటిం చింది. ఐక్య రాజ్య సమితి 2003 - 2012 దశాబ్దాన్ని అక్షరాస్యతా దశాబ్దం గా ప్రకటించింది. ప్రపంచంలోని కొన్ని దేశాలు అన్ని రకాలుగా వెనుబడి ఉం డటానికి నిరక్షరా స్యత ముఖ్య కారణంగా చెప్పవచ్చు.అంతర్జా తీయ అక్షరా స్యతాదినోత్స వం ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే అక్షరాస్య తను వ్యక్తులు మ రియు సంఘాలకు అందించటం.ఇదిపిల్లల్లోవిద్యపైనేగాకుండా, వయోజ న విద్యమీద కేంద్రీ కరించబడుతుంది.ఐక్య రాజ్య సమితి విద్యా, విజ్ఞాన శాస్త్రీయ సాంస్కృ తిక సంస్థ యునెస్కో ఐక్య రాజ్యసమితికి చెందిన ఒక ప్రధాన అంగము. ఇది ఓ ప్రత్యేక సంస్థ కూడా. దీనిని 1945లో స్థాపించారు. ఈ సంస్థ తన క్రియాశీల కార్య క్రమాలలో శాంతి, రక్షణలకుతో ద్పాటు నందించటమే గాక.అంతర్జాతీయ సహకారంతో విద్య, విజ్ఞానం, సాంస్కృతిక పరిరక్షణ కోసం పాటు పడుతుంది.యునెస్కో అంచనా ప్రకా రం యూరప్ దేశాల్లో చదువు కున్న వారి సంఖ్య ఎక్కువగా ఉం డగా,ఆఫ్రికా దేశాల్లో త క్కువగా వున్నారు.మన దే శంలో కూడా ఇంకా 30 శాతా నికి పైగా నిరక్షరాస్యులు వున్నారు. భారతదేశ అ క్షరాస్యత సుమా రు 74% . అంటే 26% నిరక్షరా స్యులు. ఐతే ప్రపంచ నిరక్ష రాస్యులలో 37% మన దేశం లోనే ఉన్నా రు. రాష్ట్రాల అక్ష రాస్యత గమనిస్తే కేరళ రాష్ట్రం 94% అక్షరాస్యతతో ప్రథమ స్థానంలో ఉంటే, బీహార్ రాష్ట్రం 62% తో అట్టడుగు స్థానంలో ఉంది. పిల్లలను ప్రతి రోజూ స్కూల్ కి పంపడం, వారి విద్యా ప్రగతి ఏ రోజు కారోజు గ్రహించడం, ప్రోత్స హించడం వంటి పనులు తల్లి తండ్రులు చేయాలి. అన్యా యాలు జరిగినప్పుడు ఎది రించి పోరాడే ధైర్యం కూడా అక్షరాస్యత ఇస్తుంది.దిన పత్రి కలు చదవ డం వల్ల లోకంలో ఎక్కడెక్కడ ఏమేమి జరుగు తుంది అనే అవగాహన విస్తృ తం అవుతుంది.చదువు పట్ల పిల్లలు ఆసక్తి చూపేటట్లు ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలి. ఉమ్మడి కృషి తోనే దేశంలో అక్షరాస్యత శాతం పెరుగు తుంది. 2026 పిరియడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం భారత దేశం లో 80.9%, తెలంగాణలో72.8% గా నమోదు అయింది.తనవం తుగా అక్షరాస్యత పై నాటిక లు రాసి,వయోజన విద్య కర దీపికలో జానపద గేయాలు రాసి అక్షర కిరణం ద్వారా 200 మంది కి పైగా నిరక్షరా స్యు ల ను అక్షరాస్యులు గా తీర్చిదిద్దినారు. ఒక్కరు ఐదుగురికిబోధిం చి కనీసం సంతకం పెట్టె విధం గా కృషి చేయాలి. సంపూర్ణ అక్షరాస్యత సామా జిక ఉద్య మంల ప్రతి ఇంటి నుండి జర గాలి.నిరక్షరాస్యతే వ్యక్తి గత సామాజిక సమస్య లకు మూ లం.అందుకే స్థానిక గ్రామీణ భాషలో చదవడం, రాయడం నేర్పాలి.శేషారావు చేసిన కృషికి జిల్లా మండల స్థాయి బహుమతులు ఎన్నో వచ్చాయి.

# ప్రజావాణిలో అందే ప్రతి ఫిర్యాదు నిష్పక్షపాతంగా విచారణ జరపాలి

-ఫిర్యాదుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాలి

-జాప్యం లేకుండా సమస్యలు పరిష్కరించాలి

-ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 07 సెప్టెంబర్

ప్రజావాణిలో అందే ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమ



ంలో ఎస్పీ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, వేధింపులు తదితర అంశాలపై అందిన ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. విచారణ పురోగతిని ఫిర్యాదుదారులకు ఎప్పటిక ప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యమని, సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదా రీతనంతో వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.

# స్పీకర్‌పై వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

-ఎమ్మెల్సీ తాతా మధు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేతల డిమాండ్

నంగునూరు, సెప్టెంబర్ 7(తెలంగాణ పత్రిక):

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తాతా మధు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు. సిద్దిపేట జిల్లా నంగునూరు ఏఎంసీ వైస్ చైర్మన్ పవన్ కుమార్ మాట్లాడుతూ స్పీకర్ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారని అన్నారు. అలాంటి పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత భాష ఉపయోగించడం సముచితం కాదని పేర్కొన్నారు. సభాపతిపై చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. ఈ ఘటన తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించాలని పవన్ కుమార్ కోరారు. బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాతా మధుసూదన్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని కోరారు. ఆయన సభ్యత్వంపై కూడా పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ శాసనసభ స్పీకర్ పదవికి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రత్యేక గౌరవం ఉందన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల పట్ల వ్యవహరించిన తీరును ఆ పార్టీ నేతలు ఒకసారి పరిశీలించుకోవాలని ఇమ్రాన్ సూచించారు. గత పరిణామాలను పరిగణనలోకి తీసుకుని ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ప్రజల తరఫున బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ విమర్శలు ఉన్నప్పటికీ రాజ్యాంగబద్ధ పదవుల గౌరవాన్ని కాపాడటం అన్ని రాజకీయ పార్టీల బాధ్యత అని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్య పాలన

-420 హామీల ఎగవేతకు నిరసనగా ప్రజావాణిలో ఫిర్యాదు

కామారెడ్డి ,సెప్టెంబర్ 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ ఆదేశాల మేరకు రామారెడ్డి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి రైతువేదిక వరకు పాదయాత్రగా చేరుకుని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కువినతిపత్రం అందజేశారు. అనంతరం తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల పట్ల జరిగిన దురుసు ప్రవర్తనకు నిరసనగా మండల ప్రధాన కార్యదర్శిసలవత్ బుచ్చిరెడ్డి మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి నారాయణరెడ్డి , పోసానిపేట గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం, మాజీ సర్పంచులు రామ్ రెడ్డి గిద్ద మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి మాజీ ఎంపీటీసీల ఫోరం కన్నాపూర్ మాజీ సర్పంచ్ బాల్ నర్సు, కన్నాపూర్ తండా మాజీ సర్పంచ్



చందర్ నాయక్ జగదాంబ తండా మాజీ సర్పంచ్ రాజునాయక్ మండల అధ్యక్షులు రాజా గౌడ్ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ రాంరెడ్డి,గంగారాం ఉప్పల్ వాయి సర్పంచ్ మాజీ, బట్టు తండా ఉపసర్పంచ్ కిషోర్ రామారెడ్డి మండలంలోని ప్రతి గ్రామ పార్టీ అధ్యక్షులు, మండలం నాయకులు బి ఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.

## మాచారెడ్డి లో గోవర్ధన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాస్తారోకో

కామారెడ్డి ,సెప్టెంబర్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్ల టీ-షర్టులు వేసుకొని అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి తదితరులను అసెంబ్లీ గేట్ వద్ద పోలీసులు అడ్డుకొని దాడి చేయడం, అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ 7ట85 కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండల కేంద్రంలో కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల - కామారెడ్డి హైవేపై రాస్తారోకో నిర్వహించారు. రేవంత్ సర్కార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రేవంత్ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, దాడులతో, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు 30వ5 ఈ రాస్తారోకో కార్యక్రమంలో- బీఆర్ఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం.కె. ముజీబుద్దీన్- మాజీ జెడ్పీటీసీ మినుకురి రామిరెడ్డి మాచారెడ్డి మండల అధ్యక్షులు బాలచంద్రం పాల్వంచ మండల అధ్యక్షులు రాజా గౌడ్బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూస శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, లష్కర్ నాయక్, కాసర్ల స్వామి, హఫీజ్, కృష్ణాజీ రావు, చెలిమెల భాను ప్రసాద్, మజీద్, రామ్మూర్తి గౌడ్ మాచారెడ్డి, పాల్వంచ సర్పంచులు, వార్డు మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ ఆదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

-బోథ్ కోర్టు జడ్జి కే సందీప్




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 07 తెలంగాణ పత్రిక

ఆదిలాబాద్ జిల్లా బోథ్ జూనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో ఈరోజు కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో కో ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేసి తేదీ 12.09.2026 శనివారం రోజున బోథ్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేట్టు న్యాయవాదులు సహకరించాలని జడ్జి కే సందీప్ తెలిపారు అపరిస్కృతంగా చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉన్న కేసులను కక్షిదారులు పరిష్కరించే ఇట్టి అవకాశమును సద్వినియోగం చేయాలనీ తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ రావ్ దేశపాండే ఏజిపి పంద్రం శంకర్ సెక్రటరీ ఠాకూర్ రూపేందర్ సింగ్ న్యాయవాదులు మోహన్ రావ్ అంగద్ కేంద్రే జమీర్ సూరిపూర్ మహేష్ గంగసాగర్ సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ విజయ్ కుమార్‌కు డా. బీ.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు




జగిత్యాల, సెప్టెంబర్ 07( తెలంగాణ పత్రిక ):

జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నల్లాల విజయ్ కుమార్ సామాజిక సేవకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. లూసియాన రీసెర్చ్ యూనివర్సిటీ (అమెరికా) 2026 సంవత్సరానికి గాను సామాజిక సేవా విభాగంలో ప్రదానం చేసే అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. మహారాష్ట్రలోని పూణేలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు విజయ్ కుమార్ ను మెమెంటో మెడల్ సీల్డుతో ఘనంగా సత్కరించారు. విజయ్ కుమార్ తన స్వంత ఖర్చులతో నిరుపేద యువకులకు కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం కోచింగ్ ఇప్పించగా అందులో నలుగురు ఉద్యోగాలు సాధించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థినులకు ప్యాడ్ ల పంపిణీ, గుడుంబా నిర్మూలనలో కీలక పాత్ర పోషించారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా వారితో మమేకమై క్రీడల వైపు మళ్లించారు. వర్షా కాలంలో దోమల బెడదతో మలేరియా డెంగ్యూ వంటి జ్వరాలు ప్రబలకుండ పలు గ్రామాల్లో మూఢనమ్మకాలు అంటరానితనం నిర్మూలన విద్య ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవార్డు పట్ల జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ తెలంగాణ కో-ఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ విజయ్ కుమార్ ను అభినందించారు.

# ఎమ్మెల్సీ తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చెయ్యాలి

-ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.
-డిమాండ్ చేసిన భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ డివిజన్ చైర్మన్ నాయకులు రావుల నాని

వెంకటాపురం. (నూగురు) సెప్టెంబర్07. తెలంగాణ పత్రిక ::



దళితుడైన స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చేసిన దిగజారుడు వ్యాఖ్యలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. దళిత స్పీకర్‌పై అసభ్య పదజాలం బీఆర్ఎస్ నేతల దురహంకారానికి పరాకాష్ట. ఎమ్మెల్సీ తాతా మధు.. ఒక దళిత స్పీకర్‌ను ఉద్దేశించి తీవ్రమైన పదజాలం ఉపయోగించడం అత్యంత అభ్యంతరకరం. ఇది కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదు. దళిత స్పీకర్ మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన తీరుగా తెలంగాణ సమాజం చూస్తోంది. సభలో మాట్లాడటానికి దమ్ము లేక,ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక,తమ నాయకుడు అసెంబ్లీకి రాకపోవడంపై సమాధానం చెప్పలేక...విషయాన్ని పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అడ్డమైన పిచ్చివేషాలు తెలంగాణ ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాజకీయ భేదాలు ఉండొచ్చు. విమర్శలు చేసుకోవచ్చు. కానీ స్పీకర్ పదవికి, వ్యక్తిగత గౌరవానికి,దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే స్థాయిలో అసభ్య పదజాలం ఉపయోగించడం ఏమాత్రం సమర్థనీయం కాదు. ఈ దురహంకారాన్ని తెలంగాణ సమాజం ముక్తకంఠంతో ఖండించాలనీ రావుల నాని కోరారు.

# దళిత స్పీకర్‌పై అసభ్య పదజాలం అత్యంత అభ్యంతరకరం

-బీఆర్ఎస్ నేతల దురహంకారానికి ఇదే పరాకాష్ట!
-చిలుకూరి సుధా బాలకృష్ణ మున్సిపల్ చైర్ పర్సన్,



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7 మిర్యాలగూడ :

దళిత స్పీకర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధు ఉపయోగించిన అసభ్యకరమైన, అవమానకరమైన పదజాలాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ తీవ్రంగా ఖండించారు. స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైన గౌరవప్రదమైన పదవి. భేదాభిప్రాయాలు ఉండొచ్చు, ప్రభుత్వాన్ని విమర్శించవచ్చు, ప్రజా సమస్యలపై ప్రశ్నించవచ్చు. కానీ ఒక దళిత స్పీకర్‌ను అవమానించేలా అసభ్య పదజాలం ఉపయోగించడం ఏమాత్రం సమర్థనీయం కాదు. సభలో ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక, తమ నాయకుడు అసెంబ్లీకి రాకపోవడంపై సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలకు పాల్పడుతున్నారని ఆమె విమర్శించారు. దళితుల ఆత్మగౌరవాన్ని, స్పీకర్ పదవి గౌరవాన్ని కించపరిచే ఇలాంటి వ్యాఖ్యలను తెలంగాణ సమాజం ముక్తకంఠంతో ఖండించాలి. రాజకీయాల్లో విమర్శలకు హద్దులు ఉండాలి. వ్యక్తిగత గౌరవాన్ని, సామాజిక ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఆదివాసీలతో దద్దరిల్లిన ఏటూరు నాగారం

-ఆకుపచ్చతో అలుముకున్న ఐటీడీఏ ప్రాంగణం
-అరుణోదయం ఆధ్వర్యంలో తుడుం దెబ్బ నిరసన

వెంకటాపురం. (నూగురు) సెప్టెంబర్ 07. తెలంగాణ పత్రిక

ములుగు జిల్లా ఎటూరు నాగారంలో ఆదివాసులతో దద్దరిల్లిన ఏటూర్‌నాగారం ఐటీడీఏ తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఏటూర్‌నాగారం ఐటీడీఏ మార్చ్--ముట్టడి భారీ నిరసన కార్యక్రమం విజయవంతం.. వేలాదిగా తరలివచ్చిన ఆదివాసులు ఏటూర్‌నాగారం: ఆదివాసుల హక్కులు, అస్తిత్వ పరిరక్షణ కోసం తుడుందెబ్బ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఏటూర్‌నాగారం ఐటీడీఏ మార్చ్--ముట్టడి కార్యక్రమం భారీగా విజయవంతమైంది. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఆదివాసులు, యువతీ యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివాసుల హక్కులను పరిరక్షించాలని, షెడ్యూల్



ప్రాంతాల్లో 5వ షెడ్యూల్, పీసా చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నాయకులు నినాదాలు చేశారు. ఆదివాసీ యువతకు ఉద్యోగాలు, విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు ఆదివాసీ ప్రాంతాల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. వేలాది మంది ఆదివాసులు ఏటూర్‌నాగారం ఐటీడీఏకు తరలిరావడంతో ప్రాంతమంతా ఆదివాసీ నినాదాలతో దద్దరిల్లింది. శాంతియుతంగా నిర్వహించిన ఈ మార్చ్--ముట్టడి కార్యక్రమం విజయవంతం కావడంతో తుడుందెబ్బ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆదివాసుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, తక్షణమే చర్చలు జరిపి న్యాయం చేయాలని తుడుందెబ్బ నాయకులు డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

-శ్వేత పత్రం విడుదల చేయాలి
-బి ఆర్ ఎస్ వెంకటాపురం మండల కమిటీ డిమాండ్

వెంకటాపురం సెప్టెంబర్ 07: తెలంగాణ పత్రిక ::

బిములుగు జిల్లా బి ఆర్ ఎస్. పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు, వెంక టాపురం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజున వెంకటాపురం మండల కార్యాల యంలో నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడు గంప రాంబాబులిమాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు, మరియు 13 డిక్లరేషన్లను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఇప్పటివరకు ఎన్ని హామీలు నెరవేర్చారో స్పష్టం చేస్తూ వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంకటాపురం తాసిల్దార్ కార్యాలయాలకు చేరుకొని వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ , మండల పార్టీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, షోలం హోంపతి. పూజారి ఆదిలక్ష్మి. వి ఆర్ కె. పురం సర్పంచ్ రమ్య వివిధ గ్రామాల పార్టీ



అధ్యక్షులు, ముఖ్య సీనియర్ నాయకులు, మంచర్ల నాగేశ్వరావు. బట్ట నాగేందర్ మహిళా నాయకురాళ్లు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇరిగేషన్ వైఫల్యాలకు కేసీఆర్ పాలనే కారణం

అసెంబ్లీ లాబీలో బీఆర్ఎస్ అధినేతపై మంత్రి తీవ్ర వ్యాఖ్యలు

తెలంగాణ పత్రిక (సెప్టెంబర్ 7) హైదరాబాద్ :

తెలంగాణ రాజకీయాల్లో నీటిపారుదల అంశం మరోసారి అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి కారణమైంది. అసెంబ్లీ లాబీలో మీడియాతో అనధికారికంగా మాట్లాడిన నీటిపారుదల శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి.. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి రంగానికి సంబంధించి గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలే ప్రస్తుత సమస్యలకు కారణమని ఆరోపించారు. తెలంగాణలో నీటి కొరతకు ప్రకృతి పరిస్థితులతో పాటు గత పాలనలో తీసుకున్న నిర్ణయాలు కూడా కారణమని ఉత్తమ్ వ్యాఖ్యానిం చారు. నీటి వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని సమర్థంగా వినియోగించ లేకపో యారని విమర్శించారు. ఇరిగేషన్ రంగంలో కేసీఆర్ పాలన పనితీరు ఆశించిన స్థాయిలో లేదని అన్నారు.

**కాళేశ్వరంపై మళ్లీ ప్రశ్నలు**

కాళేశ్వరం ప్రాజెక్టును ప్రస్తావించిన ఉత్తమ్.. భారీగా నిధులు ఖర్చు చేసినప్పటికీ ప్రాజెక్టు ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణం, పనితీరు, వ్యయాలపై ఇప్పటికే అధికారిక నివేదికలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసిన తర్వాత కూడా ప్రాజెక్టు పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రాధాన్యతలు సరిగా నిర్ణయించలేదని ఉత్తమ్ అభిప్రాయపడ్డారు. తక్కువ వ్యయంతో పూర్తయ్యే పలు ప్రాజెక్టులు కూడా పెండింగ్‌లోనే ఉండిపోయాయని



పేర్కొన్నారు.

**ఎస్ఎల్‌బీసీ, జూరాల, దిండి ప్రాజెక్టులపై ప్రశ్నలు**

గత ప్రభుత్వ హయాంలో ఎస్ఎల్‌బీసీ పనులు ఎందుకు పూర్తికాలేదని ఉత్తమ్ ప్రశ్నించారు. జూరాల, దిండి వంటి ప్రాజెక్టుల పురోగతిపైనా ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఇరిగేషన్ రంగంలో భారీగా ఖర్చు జరిగినప్పటికీ దానికి అనుగుణంగా ప్రాజెక్టులు పూర్తి కాలేదని విమర్శించారు. ఇదే సమయంలో రాష్ట్ర రాజకీయాల్లో భాషా ప్రమాణాలు దిగజారడానికి కూడా కేసీఆర్ రాజకీయ శైలి కారణమైందని ఉత్తమ్ ఆరోపించారు. చట్టసభల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా అభ్యంతరకరమైన భాష వినిపించడానికి ఆయన రాజకీయ సంస్కృతే కారణమని వ్యాఖ్యానించారు.

**బీఆర్ఎస్, బీజేపీపై విమర్శలు**

బీఆర్ఎస్, బీజేపీ మధ్య రాజకీయ సంబంధాలపైనా ఉత్తమ్ విమర్శలు చేశారు. రెండు పార్టీల వ్యవహారశైలిని ప్రజలు గమనిస్తున్నారని, వారి రాజకీయ వైఖరిపై ప్రజల్లో స్పష్టత ఉందని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం సాగునీటి అంశాన్ని కూడా ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి సంబంధించిన సాగునీటి అంశాలపై ప్రభుత్వం తన ప్రయత్నాలను కొనసాగిస్తుందని ఉత్తమ్ తెలిపారు. త్వరలో ఢిల్లీలో జరిగే ఇరిగేషన్‌కు సంబంధించిన సమావేశానికి హాజరై రాష్ట్ర ప్రయోజనాలపై చర్చించనున్నట్లు వెల్లడించారు. మొత్తంగా అసెంబ్లీ వేదికగా కాకుండా లాబీలో జరిగిన మంత్రి వ్యాఖ్యలు మరోసారి తెలంగాణలో కాళేశ్వరం సహా సాగునీటి ప్రాజెక్టులపై రాజకీయ చర్చకు తెరలేపాయి.

# వీర్లపాలెం లో తీవ్రమైన నీటి కొరత స్పందించని అధికారులు పాలకవర్గం

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 7 మిర్యాలగూడ :

మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో తీవ్రమైన నీటి కొరత ఏర్పడినప్పటికీ, అధికారులు మరియు గ్రామ సర్పంచ్ పట్టించుకోకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర నిరసన మరియు ఆగ్రహం వ్యక్తమవుతున్నాయి. గ్రామంలో తాగునీటి ఎద్దడి రోజురోజుకు పెరిగిపోతున్నా, సంబంధిత అధికారులు మరియు పాలకవర్గం సమస్య పరిష్కారానికి ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. బోర్లు ఎండిపోవడం, మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందకపోవడంతో ప్రజలు బిందెలతో రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొంది. ఈ సమస్యపై స్థానికులు మరియు బాధితులు ఎదుర్కొంటున్న ప్రధాన అంశాలు: తాగునీటి ఇబ్బందులు: రోజువారీ అవసరాలకు కూడా నీరు దొరకక మహిళలు మైళ్ల దూరం నడవాల్సి వస్తోంది. అధికారుల నిర్లక్ష్యం: నీటి ఎద్దడి గురించి ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్పంచ్ మౌనం: ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన స్థానిక సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ట్యాంకర్ల కొరత: అత్యవసరంగా నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నా అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదు. వెంటనే స్పందించి వీర్లపాలెం గ్రామంలో తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.